




# విజయభాను








విశాఖపట్నం, శనివారం 16-11-2019 | VIJAYABHANU DAILY ⭑ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 59 పేజీలు : 8 వెల : 1 రూపాయి


### మరింత బలోపేతం దిశగా

# వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ

## పథకం విస్తరణకు మార్గదర్శకాలు .. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ




అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆంధ్రప్రదేశ్ మరో కీలక ముందుడుగు వేసింది. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం విస్తరణకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. రూ. 5 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారిని కూడా ఈ పథకానికి వర్తింపచేసింది. అలాగే అన్ని రకాల బియ్యం కార్డు కలిగిన వారికి కూడా ఈ పథకం వర్తించనుంది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. వైఎస్సార్ పెన్షన్, జగనన్న విద్యా వసతి దీవెన కార్డులు ఉన్న కుటుంబాలు కూడా అర్హులుగా తేల్చుతూ ప్రభుత్వం నిర్ణయించింది. కాగా పొరుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరుల్లో 130 ఆసుపత్రుల్లో ఈ సేవలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇదివరకే ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇతర కుటుంబాలకు, ఈ క్రింది ప్రమాణాలు వర్తిస్తాయి. 12 ఎకరాల మాగాణి, 35 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్న వారు అర్హులు. మొత్తం 35 ఎకరాల కన్నా తక్కువ ఉన్న వారందరూ అర్హులు. వార్షిక ఆదాయం 5 లక్షల వరకు ఉన్న వారు అర్హులు. 5.00 లక్షల వరకు ఆదాయపు పన్ను దాఖలు చేస్తున్న కుటుంబాలు అర్హులు. 334 చదరపు అడుగులుకన్నా తక్కువ ప్రాంతానికి మునిసిపల్ ఆస్తి పన్ను చెల్లించే కుటుంబాలకు వర్తింపు . 5.00 లక్షలోపు వార్షిక ఆదాయం, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, అర్హులు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తూ.. గౌరవ వేతనం ఆధారిత ఉద్యోగులు, ప్రైవేట్ రంగ ఉద్యోగులు అర్హులు . కుటుంబంలో ఒక కారు ఉన్నా వైఎస్సాఆర్ ఆరోగ్య శ్రీ వర్తింపు. కుటుంబంలో ఒక కారు కన్నా ఎక్కువగా ఉంటే పథకానికి అనర్హులుగా ప్రభుత్వం తెలిపింది.

## అధికార పీఠం దక్కలేదని కుయుక్తులు



తాడేపల్లి: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అధికారం కోల్పోవడంతో వికృతంగా ప్రవర్తిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు విమర్శించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సొంత పుత్రుడు, దత్త పుత్తడు దీక్షల తర్వాత చంద్రబాబు దీక్ష మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు. ఇసుకపై చంద్రబాబు దొంగ దీక్ష చేస్తున్నారని, నిన్నటి దీక్షలో చంద్రబాబు పవన్ కల్యాణ్, ఎన్టీఆర్‌లను మించి యాక్టింగ్ చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబుకు విమర్శలు ఎలా చేయాలని అనిపిస్తుందన్నారు. ఇసుక కొరత వల్ల 50 మంది తరువాయి 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

### విధివిధానాలు సిద్ధం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని నూతన ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిపై విధివిధానాలు కూడా సిద్ధం చేసింది. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ.. ఎన్నికలపై స్టే ఇవ్వాలని పలువురు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం వారి విజ్ఞప్తిని తిరస్కరించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. దీనిపై కూడా హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలు అయ్యాయి. వీటిపై విచారణను నాలుగు వారాలు వాయిదా వేసిన హైకోర్టు.. ఎన్నికలు నిర్వహించేందుకు మాత్రం ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇప్పటికే పదవీ కాలం పూర్తయిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది.

## ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

- శివసేనకే ఐదేళ్లూ సీఎం పీఠం
- పదవుల పంపకాలపై వీడిన చిక్కుముడి



ముంబై: గత కొద్ది రోజులుగా సాగుతున్న మహారాష్ట్ర రాజకీయ ప్రతిష్టంభన ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ప్రభుత్వ ఏర్పాటుకు శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలు సిద్ధమయ్యాయి. ఈ మేరకు కనీస ఉమ్మడి కార్యక్రమానికి మూడు పార్టీల అధినేతలు అంగీకారం తెలిపారు. అలాగే ప్రభుత్వ ఏర్పాటు తరువాయి 2లో..

## 'జనసేన డొక్కా సీతమ్మ ఆహార శిబిరాలు'..

### భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేసిన జనసేనాని పవన్ కల్యాణ్



మంగళగిరి: జనసేన పార్టీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మంగళగిరిలో శ్రీకారం చుట్టారు. పవన్ స్వయంగా భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం చేశారు. జనసేన ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఆహార శిబిరాలు పేరిట రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తోంది. ఈ శిబిరాల ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఆహారం అందించనున్నారు. అసలు ఎవరీ డొక్కా సీతమ్మ.. జనసేన ఆమె పేరుపై ఎందుకు ఆహార శిబిరాలు ఏర్పాటు చేసిందనే అనుమానం రావొచ్చు. సీతమ్మ గొప్ప మానవతావాది.. పేదవారు ఎవరు ఏ వేళలో వచ్చి భోజనమని అడిగినా లేదు.. తర్వాత రా అనే మాట లేకుండా తరువాయి 2లో..

## బాలల హక్కులపట్ల అసెంబ్లీలో చర్చకు ప్రాధాన్యతనిస్తా

### బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

### ఏపీ శాసనసభాధిపతి తమ్మినేని సీతారాం




విశాఖ సిటీః అసెంబ్లీ సమావేశాల్లో బాలల హక్కులపట్ల సభ్యుల చర్చకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ అన్ని రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిల్చే ప్రయత్నం చేయనున్నట్లు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖ నగర కమిటీ విద్యా శాఖ ఆధ్వర్యాన బాలల హక్కులు - చట్టాలు అనే అంశంపై బాలలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు న్యాయమూర్తులచే సదస్సును శుక్రవారం వుడా చిల్డ్రన్ ఏరీనా తరువాయి 2లో..



నవ్యాంధ్ర తొలి మహిళా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నీలం సాహ్నిని శుక్రవారం సాయంత్రం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన రాష్ట్ర డీజీపీ గౌతమ్ సవాంగ్, లా అండ్ ఆర్డర్ డీజీ రవిశంకర్, రెవెన్యూ సెక్రటరీ సాంబశివరావు.






## కలెక్టర్‌తో సిట్ బృందం భేటి

- త్వరితగతిన దర్యాప్తునకు అదనపు సిబ్బంది అవసరం
- రాష్ట్రంలో వైయస్ఆర్ నవశకం
- పథకాల వర్తింపునకు డేటా కంప్యూటరీకరణ అవసరం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సహానీ
- ప్రభుత్వ పథకాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడి



విశాఖపట్నం : జిల్లా కలెక్టర్‌తో సిట్ బృందం సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం భేటి అయినది. సిట్‌కు దాదాపు 1500 ఫిర్యాదులు అందాయని దర్యాప్తు బృందం అధ్యక్షులు డా. విజయ్ కుమార్ కలెక్టర్ వి. వినయ్ చంద్‌కు చెప్పారు. త్వరితగతిన దర్యాప్తు జరగడానికి అదనపు సిబ్బంది అవసరమని, రికార్డులు టాంపరింగ్, సర్వే నంబర్లు మార్పు ఉన్నందు వలన వీటిని పరిశీలించేందుకు ఉప కలెక్టర్లకు ఇతర బాధ్యతలు అప్పగించకుండా ఉంటే త్వరితగతిన దర్యాప్తు జరుగుతుందని కలెక్టర్‌కు ఆయన వివరించారు. ఈ సమావేశంలో దర్యాప్తు బృందం సభ్యులు వై.వి.అనూరాధ, రిటైర్డ్ జడ్జి టి. భాస్కరరావు, ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు డిఆర్‌ఓ ఎం. శ్రీదేవి, ఉప కలెక్టర్ శైలజ పాల్గొన్నారు.

### రాష్ట్రంలో వైయస్ఆర్ నవశకం

రాష్ట్రంలో వై.యస్.ఆర్. నవశకం కార్యక్రమం నవంబరు 20వ తేదీ నుండి డిసెంబరు 20వ తేదీ వరకు సంక్షేమ కార్యక్రమాలకు లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సహానీ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపికపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ తరువాయి 2లో..

# ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే అధీప్‌రాజ్

సబ్బవరం : ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుంటే తద్వారా మానసిక ప్రశాంతత కల్గుతుందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ అన్నారు. మండలంలో ఆరిపాక పంచాయితీల్లోను చెరుకు కాటా వద్ద గ్రామ ఆరాధ్య దైవమైన శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 7వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం పండగ వాతావరణంలో అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగింది. శుక్రవారం బాబాకి ఉదయం 6 గంటల నుండి ధూప,దీప, నైవేధ్యాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు చిడతలు, తప్పెడు గుళ్లు, సాము గరిడీలతో భారీ మందుగుండు సామాగ్రితో అత్యంత వీనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొన్నారు.ఆలయ కమిటీ నిర్వాహకులు మళ్ల కోటి వైకాపా నాయకులు, వేదమంత్రాలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం జిల్లా స్థాయి కోలాటం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధీప్‌రాజ్ మాట్లా డుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుంటే తద్వారా మానసిక ప్రశాం తత కల్గు తుందని ప్రజలను కోరారు. గ్రామీణ ప్రాంతంలో కోలాటం, క్రీడాపోటీలను నిర్వ హించిన ఆలయ ధర్మకర్త మళ్ల కోటేశ్వరరావును అభినందించారు. అనంతరం కోలాటం, వాలీబాల్, ముగ్గుల పోటీల్లో నిర్వహించి ఈ పోటీలలో గెలుపొందిన ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కమిటీ నిర్వాహకులు అందజేశారు.



అనంతరం భారీ అన్న సమారాధన జరిగింది. అత్యధిక సంఖ్య భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయం ధర్మకర్త మళ్ల కోటేశ్వర రావు, కొటాన రాము, వనం అచ్చెంనాయుడు, వడ్డాది అప్పలరాజు, సబ్బ వరపు నారాయణమూర్తి, సబ్బవరపు ముత్యాలనాయుడు, కొటాన వెంకటరమణ, రాజు, శరగడం రాము, శరగడం అప్పలనాయుడు, బి మహలక్ష్మినాయుడు, కర్రి బాబు, డి.శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంభేరుపురం గౌరీపరమేశ్వరుల అనుపు ఉత్సవం

చోడవరం : మండలంలోని అంభేరుపురం గ్రామంలోని గౌరీపరమేశ్వరుల అనుపు మహో త్సవం నేడు(శనివారం)అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఉత్సవంలో భాగంగా గ్రామంలోని వీధులు, ప్రధాన రహదారులను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి గౌరీపరమేశ్వరులకు విశేష పూజలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఎం.వి.ఆర్ ఆర్కెస్ట్రా, డాన్స్ హంగామా, చిన్న పిల్లల చిడతలు, కోళాటం, తీన్ మార్, బాలనాగమ్మ బుర్రకథ, ఢీ జోడి డ్యాన్స్ బేబి డాన్స్, రంగస్థలం డాన్స్, రేలారేలా, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. అంభేరుపురం, గోవాడ గ్రామ ప్రజలు, పెద్దలు, స్థానిక యువత, షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతుల సహాయ



సహకారాలతో ఉత్సవంను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## వైఎస్సార్ భీమా అందజేత



భీమునిపట్నం: భీమిలి మండలం నిడిగట్టు గ్రామా పంచాయతీ నెరేళ్ళవలస కాలనీలో గురువారం మరణించిన లోడగల బాబ్జి కుటుంభమునకు వైస్సార్ భీమా మిత్ర అయింటివంటి. పోతిన వెంకటలక్ష్మి మరియు గ్రామ వాలంటీర్ రాజేష్ మరియు విఓఏ రాధలు మరణించిన కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద ఐదు వేలు వారికి అందజేశారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అధీప్‌రాజ్



పరవాడ : జివిఎమ్‌సి పరిధి 56వవార్డు లంకెలపాలెం జంక్షన్‌లో గల అభయ ఆంజ నేయ స్వామి వార్షకోత్సవములు శుక్ర వారము ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్ రాజ్, వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీను వాసురావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, ఇల్లపు ప్రసాద్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో బొద్దపు చిన్నారావు, మహలక్ష్మినాయుడు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ చోడవరం ఎన్నికల పర్యవేక్షకునిగా పాశర్ల ప్రసాద్



సింహాచలం: టీడీపీ రాష్ట్ర నాయకత్వం త్వరలో జరగ బోయే సంస్థాగత ఎన్నిక లుకు నాయకలును కార్య కర్తలను సిద్దంచేస్తూ స్థానిక ఎన్నికలలో పార్టీకి పూర్వవైభవం తెచ్చి విజయఢంకా మ్రోగించే దిశగా అందుకు తగ్గ ప్రణా ళికలలో భాగంగా అన్ని నియో జక వర్గాలకు నాయకు లను పర్యవేక్షకులుగా ప్రకటించింది ఇందులో భాగంగా 72 వ వార్డ్ సీనియర్ నాయకుడు టీడీపీ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్‌ను చోడవరం నియోజక వర్గం ఎన్నికల పర్యవేక్షకునిగా నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు ఈ సందర్భంగా 72 వ వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పాశర్ల మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పిన నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక ఎన్నికలలో పార్టీకి పూర్వవైభవం తేచ్చే దిశగా శక్తివంచన లేకుండా శ్రమిస్థానని అన్నారు.

## పెద్దాపురంలో 52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దాపురం : 52 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు రెండవ రోజైన శుక్రవారం స్థానిక ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఉదయం గ్రంథా లయమునకు సంబం ధించిన పుస్తక ప్రదర్శన, దేశభక్తి గీతాల కార్యక్రమం జరిగింది. లైబ్రేరియన్ ఏవివి సత్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దానా యుఎస్ఏ గ్లోబల్ ఛైర్మన్ బచ్చు వెంకటేశ్వరరావు,మాజీ మున్సి పల్ చైర్మన్ బచ్చు శ్రీదేవి పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యకు సంబం ధించిన పుస్తకాలే కాక గ్రంథాలయంలో ఉన్న వార్తాపత్రికలు, మహనీయుల జీవిత చరిత్రలు, తదితర గ్రంథాలను కూడా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చు శ్రీదేవి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జాతీయ



గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం ద్వారా గ్రంథాలయ ఉనికిని చాటినట్లు అవుతుందని అన్నారు. సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో సెల్ ఫోన్లు, యూట్యూబ్‌ల ద్వారా అనేక విషయాలు తెలుస్తున్నాయని అన్నారు. అయితే గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలు చదవడం ద్వారా ప్రతీ ఒక్కరూ జ్ఞాపకశక్తిని పెంపొందిం చుకోవచ్చునని అన్నారు.

## ప్రాజెక్ట్ గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎస్ఐ

దేవరాపల్లి : వివిధ రంగాలలో స్థిరపడ్డా కొంత మంది విద్యార్థిని విద్యార్థులు ప్రాజెక్ట్ గ్రంథాలయాల ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించడం ముఖ్య ఉద్దేశంతో మండలంలోని నాగయ్య పేట పాఠశాలలో ఆదర్శ వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో దేవరాపల్లి ఎస్ఐ పి. నరసింహమూర్తి చేతుల మీదుగా ఈ ప్రాజెక్ట్ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు విలువైన పుస్తకాలు చదవాలి అంటే చాలా కష్టతరమైన పని ఈ గ్రంధాలయం తో కావలసిన పుస్తకాలన్నీ ఈ గ్రంథాలయంలో లభిస్తాయని వాటిని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి.త్రినాద్‌రాజు, అప్పలరాజు, వి. వెంకటేష్, పి సంపత్ నారాయణ, ఆర్ గాయత్రీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాన్యులకు బ్రతకడమే కష్టంగా ఉంది

### భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజు స్థానిక పార్టీ కార్యాలయంలో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్యులకు బ్రతకడమే కష్టంగా ఉందని వ్యాఖ్యానించారు. భవన నిర్మాణం మరియు అనుబంధ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మంది ఉన్నారని, వీరందరూ ఏరోజుకి ఆరోజు పని చేసుకొని కుటుంబ సమేతంగా బ్రతుకుచున్నారని, ఇలాంటి వారికి పనులు లేకుండా అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకొనే స్థితికి వచ్చారని దీనం తటికి ప్రభుత్వం నిబంధనలే కారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన కృత్రిమ ఇసుక కొరత కారణంగా కార్మికులకు పనులు లేక ఇబ్బంది పడు తుంటే బాధ్యతగా వ్యవహరించవలసిన మంత్రులు హేళనగా మాట్లాడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసంగా ఉందని గంటా నూకరాజు అన్నారు. భారతదేశం మొత్తం మీద ఇసుక కొరత కారణంగా కార్మికులు మరణిం చడం ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఉందని ఇంత చేతకాని ప్రభుత్వాన్ని నేనెప్పుడూ చూడలేదని గంటా నూకరాజు విమర్శించారు. ఇసుక ఇవ్వక పోగా ప్రతిపక్షాల నాయకులు కార్మికు లకు మద్దతుగా రోడ్డుమీదకు వస్తే అధికార పార్టీ నాయ కులు వ్యక్తిగతమైన దూషణలకు వెళుతున్నారని, ఇలాంటి చర్యలకు కరెక్టు కాదని చెప్పారు. ఇసుక కొరత కారణంగా ఇప్పటికి 43 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇప్పుడు ప్రభుత్వం ఇసుక వారో త్సవాలు పేరిటా కార్మికులను మరొకసారి మోసం చేస్తున్నారని, విపరీ తంగా ఇసుక రేట్లు పెంచి సామా న్యులకు అందుబాటులో లేకుండా చేసి, ఇప్పుడు సిమెంట్ ధరలు కూడా విపరీతంగా పెంచి సామాన్యులను మోసం చేస్తున్నారని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేసారు. ఇసుక వారోత్సవాలు చేసినట్లు మరొక రెండు నెలలు పోయిన తరువాత సిమెంట్ వారోత్సవాలు చేసు కోవాలని ఎద్దేవా చేశారు.

మొదటి పేజీ తరువాయి

## కలెక్టర్‌తో సిట్ బృందం భేటి

సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపికకు పథకాల వారీగా మార్గదర్శకాలు విడుదల చేయడమైనదని, ఎంపికైన అర్హులకు బియ్యం కార్డు, వై యస్ ఆర్ ఆరోగ్య శ్రీ, వై యస్ ఆర్ పింఛను, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెనకు కొత్త కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులు కొనసాగుతాయని, వీటితో పాటు వై యస్ ఆర్ మత్స్యకార భరోసా, వై యస్ ఆర్ నేత్ర నేస్తం, జగనన్న అమ్మ ఒడి, కాపు నేస్తం, దర్జీ, రజక, నాయి బ్రాహ్మణ లబ్ది పథకాలు, సున్నా వడ్డీ, ఇమామ్, పాస్టర్‌ల పారితోషకం, అర్చకుల వేతనం పెంపు కార్యక్రమాల ఎంపిక జరగాలన్నారు.

పథకాల వర్తింపునకు డేటా కంప్యూటరీకరణ అవసరం

ఎంపిక పక్కగా జరగాలని, రోజువారీ డేటా కంప్యూటరీకరణ చేయాలని తెలిపారు. ఎం.పిడి.ఓ లు, మున్సిపల్ కమీషనర్ లు పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని, సోషల్ ఆడిట్ చేసి గ్రామ సభలలో ఎంపిక కార్యక్రమం వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. లబ్దిదారుల ఎంపికపై వాలంటీర్లు, సంబంధిత సిబ్బందికి శిక్షణ కల్పించాలని, మండలాలకు మాస్టర్ ట్రైనర్ లను ఎంపిక చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో లబ్ధిదారుల తొలగింపు జరగదని, అర్హులైన మరింతమంది చేరాలని చెప్పారు. గృహాలను సక్రమంగా మేపింగ్ చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ పరిమితి నెలకు 10 వేల రూపాయలు కాగా, పట్టణ ప్రాంతాల్లో 12 వేల రూపాయలు ఉంటున్నట్లు వివరించారు. విద్యుత్ నెలకు 3 వందల యూనిట్లు వరకు వినియోగించినా అర్హులేనని, ట్రాక్టర్లు, టాక్సీలు, ఆటోలను కలిగినా కూడా మినహాయింపు ఉంటుందని, సంబంధిత శాఖల నుండి ముందుగా వివరాలు తీసుకుని లబ్దిదారుల వద్దకు వెళ్లి విచారణ చేసి నిర్ధారణ చేయాలని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులందరూ అర్హులేనని, నవ రత్నాల క్రింద అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు వీడియో కాన్ఫరెన్స్ లో పౌర సరఫరాల శాఖ కమీషనర్ కోన శశిధర్, గ్రామీణ మరియు పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ గరిజా శంకర్, మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఇన్ చార్జ్ జాయింట్ కలెక్టర్ మరియు డిఆర్ఓ ఎం. శ్రీదేవి, జాయింట్ కలెక్టర్ - 2 ఎం.వి. సూర్యకళ, జడ్పీ సీఈవో రమణమూర్తి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ జెడి మల్లికార్జునరావు, సాంఘిక సంక్షేమశాఖ డిడి జయప్రకాష్, డ్వామా పీడీ పి. సందీప్, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, సిపిఓ, జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు తనూజ రాణి, పంచాయతీ రాజ్ ఎస్ ఇ సుధాకర్ రెడ్డి, డిపిఓ కృష్ణ కుమారి, డిఎంహెచ్ఓ తిరుపతిరావు, డి ఎస్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## అధికార పీఠం దక్కలేదని కుయుక్తులు

చనిపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వెనుకబడిన వర్గాల వారు సీఎం జగన్ వెనుక ఉన్నారు కాబట్టే 151 సీట్లు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు రాజకీయాల్లోకి మత ప్రస్తావన ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు. పరిపాలనకు మతానికి ముడిపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. దీక్షలో నారా లోకేష్ సీఎం డౌన్ డౌన్ అనగానే ఇద్దరు టీడీపీ నేతలు పార్టీ నుంచి జారిపోయారని, చంద్రబాబు తానా అంటే పవన్ కల్యాణ్ తందానా అంటున్నారని అంబటి ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం

అనంతరం పదవుల పంపకాలపై కూడా మూడు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. రాష్ట్ర రాజకీయ వివాదానికి కేంద్ర బిందువైన సీఎం పిఠాన్ని ఐదేళ్లపాటు శివసేనకు ఇచ్చేందుకు ఎన్సీపీ, కాంగ్రెస్ అంగీకరించాయి. కాంగ్రెస్‌కు అసెంబ్లీ స్పీకర్, ఎన్సీపీకి మండలి చైర్మన్ దక్కేలా నేతలు అంగీకారానికి వచ్చారు. శివసేనకు సీఎంతో పాటు 14 మంత్రి పదవులు దక్కనున్నాయి. ఎన్సీపీకి డిప్యూటీ సీఎం, 14 మంత్రి పదవులు, కాంగ్రెస్‌కు డిప్యూటీ సీఎంతో పాటు 12 మంత్రి పదవులు ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. దీనికి మూడు పార్టీల అధినేతలు ఉద్దవ్ ఠాక్రే, శరద్ పవార్, సోనియా గాంధీ అంగీకారం తెలిపారు.

## బాలల హక్కులపట్ల అసెంబ్లీలో చర్చకు ప్రాధాన్యతనిస్తా




థియేటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా న్యూరో సైక్రియాట్రి విభాగం అధ్యక్షుడు డాక్టర్ బి. రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, శాసన మండలి సభ్యులు పాలకపాటి రఘురామవర్మ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, శాసనసభ్యుడు గొల్ల బాబూరావు, విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, న్యాయమూర్తులు డి. ధర్మారావు, సనపల దామోదరరావు, సీఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం, జిల్లాలో వివిధ శాఖల అధికారులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం బాలలు, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులనుద్దేశించి శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ బాలల హక్కులను రక్షించాల్సిన బంధువులు వారి తల్లిదండ్రులే లైంగిక వేధింపులు, వారిని రకరకాల కారణాలవల్ల హత్యలు చేయడం, ఆత్మహత్యలకు ప్రేరేపిస్తూండడం, చూస్తుంటే సమాజం ఎటు పయనిస్తోందో అర్థం కావడం లేదన్నారు.

బాలల హక్కులకు విఘాతం కల్గినట్లు ప్రభుత్వాల దృష్టికి వస్తే వాటిని ప్రేరేపించిన వారిని ఉపేక్షించ కూడదన్నారు. ప్రస్తుతం సమాజంలో పెరిగిపోతున్న బాలలపై వేధింపులు, లైంగిక కార్యకలాపాల కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు అన్ని జిల్లాల్లో ప్రత్యేక బాలల కోర్టులు ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి సూచనలు చేయనున్నామన్నారు. సమాజంలో బాలలపై నేర ప్రవృత్తి తగ్గాలంటే అగంతకులపై కఠిన శిక్షలే శరణ్యమన్నారు. రాష్ట్రంలోని బాలల హక్కులు, సంక్షేమానికి మరిన్ని నూతన చట్టాలు తీసుకువస్తూ వాటిని అమలు జరిగేలా చర్యలను వేగవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. చైల్డ్ రైట్ల్ ప్రొటెక్షన్ ఫోరం బాలల పక్షాన నిలబడుతూ చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు తీసుకువెళుతున్న ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాంకు మరియు 13 జిల్లాల ఫోరం సభ్యులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

బాలల నవశకానికి నాందిపలకండి

ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్, న్యాయమూర్తి దుంపల ధర్మారావు, డిఎల్ఎస్ఎ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సనపల దామోదరరావు, ఆంధ్రా యూనివర్శిటీ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ. పూజారి హరిప్రకాష్‌లు మాట్లాడుతూ చట్టాలను అమలు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగంతో పాటు తల్లిదండ్రులు, సమాజం చేయూతనందించినప్పుడు బాలల నవశకానికి నాంది పలికినవారమౌతామన్నారు. బాలలు వారి తల్లిదండ్రులు హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మంచి ప్రసంగాల వలన బాలలల్లో మానసిక స్థైర్యం మనో ధైర్యం కల్పించే విధంగా ఉండడంతో పిల్లల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, లఘు నాటిక, అంధులచే నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని ఆకర్షించాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి బి. లింగేశ్వర రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ రమణమూర్తి, జిల్లా బాలల సంరక్షణాధికారి ఎ. సత్యనారాయణ, 1098 చైల్డ్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ డేవిడ్ రాజు, ఫోరం జాతీయ కార్యదర్శి డి. ప్రకాష్, ఫోరం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర సభ్యులు డి. శకుంతల, జి.వి. కుమార్, సత్యవతి, ఎల్లయ్య, డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, పి. శేఖర్, శ్రీకాకుళం విజయనగరం జిల్లాల ఫోరం సభ్యులు అధిక సంఖ్యలో బాలురు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'జనసేన డొక్కా సీతమ్మ ఆహార శిబిరాలు'..

పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చేవారు. అందుకే ఆమె పేరును ఇప్పటికీ అందరూ తలచుకుంటుంటారు. అందుకే ఆమె పేరుతో జనసేన ఇప్పుడు ఆహార శిబిరాలు ఏర్పాటు చేశారు.

# డెంగ్యూ కేసు వచ్చిన చోట ఏక్టివ్ - పేసివ్ సర్వయిలెన్స్ నిర్వహించండి

## జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన



విశాఖపట్నం: జి.వి.ఎం.సి. రెండవ జోన్ 10వ వార్డు భానువీధి, రాజ్యలక్ష్మి టెంపుల్ వీధిలో ఒక పాపకు డెంగూ సోకినందున ఆ ఇంటిని శుక్రవారం కమిషనర్ డా॥ జి.సృజన సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. పాప ఆరోగ్యం గురించి వాకబు చేశారు. పాపను కెజిహెచ్‌లో నాలుగు రోజుల క్రితం చేర్పించినట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. ఆ ప్రక్కనే చెత్తకుప్పలు ఉన్నట్లు గుర్తించి వెంటనే తొలగించాలని ఎఎంఒహెచ్ డా॥ ఎస్.జయరాంను ఆదేశించారు.

తొలగించడానికి అయ్యే వ్యయాన్ని జరిమాన రూపంలో రాబట్టాలని పేర్కొన్నారు. ఆర్.టి.ఎం.ఎస్. ద్వారా 10వ వార్డులో చెత్త సేకరణ వాహనాలను పరిశీలించారు. ప్రజలు తడి - పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని, అదేవిధంగా హెజర్డస్ వేస్ట్‌ను (ప్రమాదకర చెత్తను) వేరుగా నిల్వ ఉంచి అందజేయాలని పేర్కొన్నారు. అన్ని మైక్రోపాకెట్లు కవర్ చేయాలని (ఎ.పి.ఇన్‌ఫ్రా అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్) సంస్థ ప్రతినిధి ఓ.రాజేష్‌బాబును ఆదేశించారు. అన్ని ఓపెన్ సైట్స్‌ను పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. డెంగూ నేను గుర్తించిన ఇంటికి 400 మీటర్ల పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని వార్డు స్పెషల్ ఆఫీసర్ రమణమ్మను ఆదేశించారు. పరిశుభ్రతతో బాటు, తడి- పొడి చెత్త విభజన, సేకరణకు ప్రజలు సహకరించి స్వచ్ఛ విశాఖకు దోహదపడాలని కోరారు.

పర్యటనలో సిఎంఓహెచ్ డా॥ ఎ.హేమంత్, ఎఎంఓహెచ్ డా॥ ఎస్.జయరాం, జోనల్ కమిషనర్ డి.శ్రీనివాస్, ఇఇ వెంకటి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శానిటరీ సూపర్‌వైజర్ జనార్ధన్, ఎసిపి పాత్రో, ఎపిపి బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం వద్ద షెడ్ ప్రారంభం



నాతవరం: గ్రామస్తుల సహకారంతో షెడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని నాతవరం వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు అన్నారు. శుక్రవారం నాతవరం గ్రామ ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ కోటమ్మ తల్లి వనంలో నూతనంగా నిర్మించిన షెడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జమీలు మాట్లాడుతూ గ్రామస్థులు సహకారంతోనే ఈ షెడ్ నిర్మాణం వేగవంతంగా పూర్తయిందన్నారు. ఈ షెడ్ నిర్మాణానికి ఎనిమిది లక్షలు ఖర్చు అయిందని చెప్పారు. కోటమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామస్తులు విరాళాలతో నిర్మాణం జరిగిందని చెప్పారు. ఈ నెల 18న సోమవారం ఈ అమ్మవారి సన్నిధిలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, సుమారు 5వేల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కరక అప్పలరాజు, వైసిపి సీనియర్ నాయకులు పైల పోతురాజు, నాతవరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పోలుపర్తి శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతీ రైతుకూ భరోసా

గొలుగొండ: అర్హత ఉన్న ప్రతీ రైతుకు వైయస్సార్ రైతు భరోసా అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని గొలుగొండ వ్యవసాయాధికారి మధుసూధనరావు తెలిపారు. మండలంలో 11368 ఖాతా నెంబర్లు ఉండగా ఇందులో 8304 మంది రైతులు రికార్డులు సక్రమంగా ఉండటంతో అప్‌లోడ్ చేయగా, 7131 మంది రైతులకు రైతు భరోసా డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో రూ.4 కోట్లు 86లక్షల వరకు నిధులు పడ్డాయన్నారు. అలాగే డి పట్టా, ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు పొందిన మరో 834 మంది రైతులకు గాను అప్‌లోడ్ చేశామని, వారికి రెండు రోజుల్లో నిధులు జమ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

రికార్డులు సక్రమంగా ఉన్న ప్రతీ రైతుకు పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించే వైయస్సార్ భరోసా అందించడం జరిగిందని తెలిపారు.

# జనసేన ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఆహార శిబిరం



మధురవాడ : మహా విశాఖ 5వ వార్డ్ పరిధి కొమ్మాది కూడలి వద్ద శుక్రవారం భవన నిర్మాణ కార్మికులకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల సందీప్ నేత ృత్వంలో డొక్కా సీతమ్మ ఆహార శిబిరంను ఏర్పాటు చేసారు. జరిగిన ఈ శిబిరంలో పంచకర్ల సందీప్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఇసుక కొరతతో పనులు లేక తిండికి ఇబ్బందులు పడకూడదనే అధినేత ఇచ్చిన పిలుపుమేరకు పార్టీ నేతలు, కార్యకర్తలు విధిగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం ను ప్రతిరోజూ విన్నవించినా, పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం కార్మికులను రోడ్డున పడేసిందనని, కార్మికుల ఆకలి బాధలు తీరెలా వారి కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని, ఇసుక ఇబ్బందులు తొలగే వరకు నెలకు 10 వేలు ఆర్థిక సహాయం అందివ్వాలని, ఇసుక కొరత తీరి అందరికి పనులు వచ్చేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు,

తమ పార్టీ తరపున డొక్కసీతమ్మ పేర ఆహార శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రంలో సంతోష్ బరాటం, సంతోష్ నాయుడు, ప్రకాష్, వాంద్రసి శ్రీను, అధిక సంఖ్యలో భావన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### ముదురుతున్న వైకాపా, దేశం ఇసుక వాగ్వాదాలు

అమరావతిః చంద్రబాబు ఇసుక దీక్షతో ఏపీలో రాజకీయం వేడెక్కింది. వైఎస్సార్‌సీపీ-టీడీపీల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. చంద్రబాబు దొంగ దీక్షలు చేస్తున్నారని మంత్రులు, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, నేతలు ఆరోపిస్తే.. ఇసుక కొరత తీర్చకుండా భవన నిర్మాణ కార్మికుల తరపున పోరాడుతున్న తమపై విమర్శలు చేస్తున్నారని టీడీపీ కౌంటరిస్తోంది. కార్మికుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా అంటూ మండిపడుతోంది. ఇక ట్విట్టర్‌లోనూ రెండు పార్టీల మధ్య వార్ నడుస్తోంది.

# ఆంగ్ల మాధ్యమం ప్రతీ విద్యార్థికి బంగారుబాట

## వైసిపిసిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మన బడి-నాడు నేడు పథకాన్ని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపిసిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు మాట్లడుతూ ప్రస్తుత కాలంలో ఏచిన్న ఉద్యోగం కావాలన్నా ఇంగ్లీషు తప్పనిసరి అని అన్నారు. కాబట్టి ఇంగ్లీషు మీడియం చాలా అవసరమనీ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి పేద విద్యార్థికి బంగారు బాట అని అన్నారు. రాష్టంలో మెదటి సారిగా తల్లిదండ్రుల కమిటి విదానంలో సామాజిక కాంట్రాక్ట్ పద్ధతిలో తోమ్మిది రకాల పనులు చేపడుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ అఫీసర్ కోటేశ్వరావు, ఎమ్ పిడిఒ కరుణా కుమారి, విద్యాశాఖా అదికారిణి సునీత, ఇఒఅర్ డి పద్మజ, మండల పార్టీ అధ్యక్షులు సిరిపురుపు అప్పల నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పీ స్ రాజు, మండల యూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టి శేఖర్, వై సి పీ నాయకులు పైల అప్పల నాయుడు (జూనియర్), వెన్నెల సన్యాసిరావు, బురద రాజు, కోన రామారావు, సీతారామయ్య, బొద్దపు చిన్నారవు, గొర్లి గోపి, తాతజి, బూస అప్పలరాజు, పైల అప్పలనాయుడు, పల్లా గోవింద్, టీవీ అప్పారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు జనసేన అన్నదానం



నర్సీపట్నం: ఇసుక లేక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరున జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర సహకారంతో నర్సీపట్నం పెదబడ్డేపల్లి ఆంజనేయస్వామి గుడి వద్ద శుక్రవారం ఆహార శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు 15, 16 తేదీల్లో ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం జనసేన నాయకులు, కార్యకర్తల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంల ఇసుక సమస్య వల్ల భవన నిర్మాణ రంగం కుదేలైందన్నారు. ఇసుక దొరక్క భవన నిర్మాణ కార్మికులు పస్తులతో ఉంటున్నారన్నారు. దీంతో జనసేన పార్టీ తరపున ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చమ్మచింత గ్రామంలో చైతన్య అవగాహన సదస్సు




నాతవరం: చమ్మచింత గ్రామంలో శుక్రవారం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు పోటీ పరీక్షలలోని మెరుగైన ఫలితాలు సాధించాలని పూర్వ విద్యార్థులు చైతన్య అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు పుస్తకాలు, మెటీరియల్స్, పరీక్ష ఫీజు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న స్వచ్ఛంధ సేవా సంస్థ అయిన ' సాయానికి పది రూపాయల' సంస్థ వ్యవస్థాపకులు, ప్రేరణా ఉపన్యాస కులు గొర్లి నూకరాజు హాజరై మాట్లాడుతూ విజ్ఞానమే మీ భవిత కు కల్పవృక్షమన్నారు. ఆర్థిక కారణాల వల్ల ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకూడదని, ప్రతీ విద్యార్థి విషయ అవగాహనతో నైపుణ్యాలు అభివృద్ధి చేసుకొని వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు పుస్తకాలు, మెటీరియల్స్, 2వేల నగదు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం జయలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ మైనం నూకరాజు, దివానం, పూర్వ విద్యార్థులు నానాజీ, వినోద్, సందీప్, సురేష్, హరి, చంటి, దొరబాబు, శివ పాల్గొన్నారు.

# గ్రంథాలయాలే నవ సమాజ వారథులు




ఆంధ్ర విశ్వ కళాపరిషత్: గ్రంథాలయాలే నవ సమాజ వారథులు అని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎయులోని డాక్టర్ విఎస్.కృష్ణాలైబ్రరీ ఆధ్వర్యంలో వర్సిటీలోని ప్లాటినం జూబ్లీ అతిథి గృహంలో శుక్రవారం యూజర్ ఎవేర్‌నెస్ ప్రోగ్రాం ఆన్ వెబ్‌ఆఫ్‌సైన్స్ అండ్ ఎండ్ నోట్ అంశంపై వర్కుషాప్‌నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ కృష్ణమోహన్ పాల్గొని ప్రసంగించారు. ఆధునిక విద్యా,పరిశోధన అవసరాలకు అనుగుణంగా డిజిటల్ లైబ్రరీలు మరిన్ని రావాల్సి అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవితకు లైబ్రరీలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయన్నారు. ఎయులోని డాక్టర్ విఎస్.కృష్ణా లైబ్రరీ దేశంలోనే ఎంతో గుర్తింపు పొందిందన్నారు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా లైబ్రరీలను ఆధునీకరించాల్సి న అవసరం ఉందన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి తోడుగా లైబ్రరీలను ఉపయోగించుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం మరింత సులువు అని పేర్కొన్నారు. ఎయులోని విశాలమైన ఆవరణలో కొలువైన ఉన్న లైబ్రరీలో ఎంతోమంది చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించిన విషయాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ముఖ్య నిర్వహణాధికారి ఆచార్య కె.విశ్వేశ్వరరావు, చైన్నె నుంచి క్లారివేట్ ఎనలటిక్స్‌నుంచి సొల్యూషన్ కన్సల్టెంట్ జశ్వంత్ జెన్నీ, ఆచార్య లలితా భాస్కరి, రమాసుథ, లింగరాజు, ఎస్ఎస్.జనార్ధనరావు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రతినిధులు సుమారు వందమంది పాల్గొన్నారు.

# ప్రసారాల నిలిపివేత పక్షపాతవైఖరే

## ఎంపీ గల్లా జయదేవ్



అమరావతి: పత్రికా స్వేచ్ఛపై జగన్ ప్రభుత్వం విడుదల చేసిన.. జీవో విషయాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామని ఎంపీ గల్లా జయదేవ్ అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై.. చంద్రబాబుతో చర్చించామన్నారు. ఏబీఎన్ ఛానల్‌పై ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఏబీఎన్ ప్రసారాలు నిలిపివేసే ప్రయత్నానికి వ్యతిరేకంగా.. యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రపంచం మొత్తం ఒకటి నుంచి ఐదో తరగతి వరకు.. మాతృభాషలో విద్యాబోధన చేస్తోందని పేర్కొన్నారు. ఏపీలో మాత్రం ప్రభుత్వం రివర్స్‌లో పోతోందని ధ్వజమెత్తారు.

# 16 నుండి విశాఖ మ్యూజియంలో సోలో పెయింటింగ్ ప్రదర్శన

### జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన

విశాఖపట్నం : విశాఖ మ్యూజియంలో ఎయు ఫైన్ ఆర్ట్స్ విద్యార్థి సాయిశరణ్ సంయుక్తంగా నవంబరు 16 నుండి 18వ తేదీ వరకు సోలో పెయింటింగ్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌ను ప్రాజెక్ట్ డైరెక్టర్ షిప్ బిల్డింగ్ సెంటర్ వైస్ అడ్మిరల్ కోళిదాస్ శ్రీనివాస్ శ్రీమతి కె.వి.రావులు 16వ తేదీ ఉదయం 10 గంటలకు జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 16, 17 తేదీల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు, 18వ తేదీన ఉదయం 11 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు మ్యూజియం వేళల్లో తెరచి ఉంచబడుతుంది. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రదర్శనను విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో కోరారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి కార్తీకమాస ఆరాధాన మహోత్సవాలు



నర్సీపట్నం: నర్సీపట్నం అబీద్ సెంటర్‌లోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంధ్ర స్వామి వారి కార్తీక మాస ఆరాధాన మహోత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఆలయ గౌరవ అధ్యక్షులు పెదపాటి గోవిందరావు, శాస్త్రి నేతృత్వంలో నూతన అధ్యక్షులు జవ్వాది నాగేశ్వరరావు దంపతులచే ఉత్సవరాట వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 30 వరకు తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయన్నారు. 17న కలశస్థాపన, అదే విధంగా 17, 18, 20 తేదీల్లో ఉదయం స్వామివారి పూజలు, సాయంత్రం హరిభజన, 19న మంగళవారం రాత్రి 7 గంటలకు జి.రాధాకుమారి(మ్యూజిక్ డిప్లమో), ఆల్ ఇండియా రేడియో బి గ్రేడ్ కళాకారిణి, విజయనగరం వారిచే భక్తి సంగీతం, లలిత సంగీతం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు రాత్రి 9 గంటలకు బ్రహ్మశ్రీ కట్టాజేజి నారాయణ భాగవతార్ వారిచే శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాలజ్ఞానం, హరికథలు చెబుతారన్నారు. 23న శ్రీవీరబ్రహ్మేంద్రస్వాముల వారికి గోవిందమ్మ వార్లకు వానపల్లి వాసు, కామాక్షి, సప్పా వెంకటరమణ, జయలక్ష్మి దంపతులచే కళ్యాణం నిర్వహిస్తామన్నారు. 25వ తేదీ కంచి కామాక్షి అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. 20వ తేదీన అన్నసమారాధాన, 30వ తేదీన సాయంత్రం 5 గంటలకు శ్రీస్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కావున ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కొవ్వాడ మధు, కార్యదర్శి కేశవకుర్తి బాబురావు, ఉపకార్యదర్శి చిప్పాడ సత్తిబాబు, కోశాధికారి కొమ్మోజు భోగలింగాచారి, సహాయ కోశాధికారి గానుగుల సత్యనారాయణ, సప్పా రమణ, విశ్వబ్రాహ్మణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 40 లీటర్ల సారా పట్టివేత

నాతవరం: మండలంలోని సుందరకోటలో 40 లీటర్ల సారా ప్యాకెట్లు పట్టుకున్నట్లు నాతవరం ఎస్సై జె.రమేష్ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు గ్రామంలోని పట్టెం చంద్రమ్మ వద్ద వీటిని స్వాదీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# పారిశ్రామిక సాఫ్ట్ వేర్ రంగంలో కొత్త విప్లవం




మధురవాడ : ఆర్ పి ఏ (రోబోటిక్ ప్రాసెసింగ్ ఆటోమేషన్) ద్వారా పారిశ్రామిక రంగంలో కొత్త విప్లవానికి నాంది పలుకుతుందని మహా విశాఖ నాలుగో వార్డ్ పరిధి గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన సదస్సులో సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. గాయత్రి విద్యా పరిషత్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఐదు జిల్లాల నుంచి సుమారు వందమంది అధ్యాపకులు హాజరయ్యారు సి ఐ సి, ఐ టి విభాగాల్లో మారుతున్న సాంకేతిక విప్లవానికి అనుగుణంగా రూపొందించిన రోబోటిక్ ప్రాసెసింగ్ ఆటోమేషన్ ద్వారా పారిశ్రామిక రంగంలో అనేక ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని పారిశ్రామిక రంగంలో ఆటోమేషన్ ప్రాసెసింగ్ ద్వారా తక్కువ సమయంలో కచ్చితమైన ఫలితాలు అందిస్తుందని రానున్న కాలంలో అటు పారిశ్రామిక రంగానికి ఇటు విద్యార్థులకు ఏ విధముగా ఉపయోగపడనున్నదో సంస్థ ప్రతినిధులు అధ్యాపకులకు వివరించారు దీని ద్వారా పారిశ్రామిక రంగం అభివ ృద్ధితో పాటు విద్యార్థులు తగు అవకాశాలు పొందగలరని తెలిపారు. గాయత్రి విద్యా పరిషత్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు సాంకేతికంగా మంచి ఫలితాలను ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు బసవ దర్శన్, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ప్రొఫెసర్ పి వెంకట్ రావు, సంస్థ డీన్ లు, హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు.

### చిదంబరానికి బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరానికి ఐఎన్ఎక్స్ మీడియా కేసులో మరోసారి నిరాశ ఎదురైంది. ఈ కేసులో చిదంబరం దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు శుక్రవారంనాడు తోసిపుచ్చింది. ఆయనపై ఆరోపణల తీవ్రత దృష్ట్యా బెయిల్ నిరాకరిస్తున్నట్టు కోర్టు తెలిపింది.

# విజయభాను సంపాదకీయం

## పర్యావరణవాది

వాతావరణ మార్పు సమస్యకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌ను ఆడిపోసుకున్న తీరు అత్యంత అభ్యంతరకరంగా ఉన్నది. ఒక దేశాధ్యక్షుడు ఇంతగా నోటికి వచ్చినట్టు అబద్ధాలు ఆడటం ఆశ్చర్యకరం. చైనా, రష్యా, భారత్ వంటి దేశాలు కాలుష్యాన్ని తగ్గించడానికి ఏమీ చేయడం లేదనీ, ఈ దేశాలు సముద్రంలో పారేసిన చెత్త సముద్రం తమ దేశ తీర ప్రాంతం లాస్ ఏంజెల్స్‌కు తేలుకుంటూ వస్తున్నదనీ ఆయన న్యూయార్క్ ఎకనమిక్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ ఆరోపించారు. భారత్, చైనా, రష్యా వంటి పెద్ద దేశాలతో పోలిస్తే తమ దేశం అమెరికా చిన్న భూభాగమని ఆయన చెప్పుకున్నారు. ఒకవైపు మన దేశం కాలుష్యాన్ని వెలువరిస్తుంటే, తామేదో స్వచ్ఛంగా ఉన్నామనేది ఆయన వాదన. వర్ధమాన దేశం కనుక భారత్‌కు తామేదో తోడిపెడుతున్నట్టు బాధపడిపోయాడు. మనది కూడా వర్ధమాన దేశమే అని వ్యంగ్యంగా సభికుల నవ్వుల మధ్య ఆయన వ్యాఖ్యానించాడు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత అమెరికా వాతావరణ మార్పును అరికట్టడానికి ఉద్దేశించిన ప్యారిస్ ఒడంబడిక నుంచి వైదొలిగింది. ఇదొక బాధ్యతారహితమైన చర్య. కానీ తన చర్యను సమర్థించుకోవడానికి ప్యారిస్ ఒడంబడికనే తప్పుపట్టడం ట్రంప్‌కే చెల్లింది. ప్యారిస్ ఒడంబడిక ఏకపక్షమైనదనీ, భయానకమైనదనీ, ఆర్థికంగా అన్యాయమైనదనీ ట్రంప్ తప్పు పట్టాడు. అదే కనుక అంగీకరిస్తే ఇక చమురు వెలికి తీయవద్దు, ఇంధనం వద్దు అన్నట్టుగా ఉన్నదని ఆయన విమర్శించారు. ప్యారిస్ ఒడంబడిక వల్ల అమెరికాలో ఉద్యోగాలు పోతుంటే కాలుష్యం సృష్టించే విదేశాలకు రక్షణ కల్పించేదిగా ఉన్నదని కూడా ఆయన ఆరోపించారు. ఈ ఒడంబడిక వల్ల అమెరికాకు లక్షలాది కోట్ల డాలర్లు నాశనమైపోతాయంటూ, ఈ ఒడంబడిక నుంచి వైదొలుగడాన్ని సమర్థించుకున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ట్రంప్ తనను తాను గొప్ప పర్యావరణవాదిగా చెప్పుకోవడం! ట్రంప్ ఏ ఒక్క సత్యవాక్యం పలుక లేదనేది ఆయన ప్రసంగం చూస్తే తెలిసిపోతుంది. కొన్ని దేశాలు ప్లాస్టిక్ చెత్తను సముద్రంలో పారేయడం వల్ల ఉత్తర-మధ్య పసిఫిక్ సాగరంలో భారీగా చెత్త తేలియాడుతున్న మాట నిజమే. కానీ ఈ చెత్త సముద్రంలో పారేసే దేశాలలో భారత్ లేదు. భౌగోళికంగా చూసినా భారత్ చెత్త అక్కడకు చేరే అవకాశం లేదు. భారత్‌తో పోలిస్తే అమెరికా చిన్న భూభాగం కూడా కాదు. పరిమాణంలో భారత్ కన్నా అమెరికా దాదాపు మూడు రెట్లు పెద్దది. ఏటా 15.5 మెట్రిక్ టన్ను ల గ్రీన్‌హౌజ్ వాయువులను వెలువరిస్తున్నది. ఇది సగటున భారత్ కన్నా పదింతలు ఎక్కువ. అయినా తమ చిన్నదేశం తమ బతుకేదో తాము స్వచ్ఛంగా బతుకున్నట్టు చెప్పుకోవడమేమిటి? భూతాపం పెరుగడానికి, ఓజోన్‌పొర దెబ్బతినడానికి ఇన్నేండ్లుగా పారిశ్రామిక దేశాలే కారణం. పర్యావరణాన్ని నాశనం చేస్తూ పారిశ్రామిక దేశాలు అభివృద్ధి చెందాయి. భారత్ వంటి దేశాలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్నాయి. శిలాజ ఇంధనాలను వాడకూడదని, పర్యావరణ హితమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే వాడాలని ఆంక్షలు పెడితే ఈ దేశాలు ఇక ఎన్నటికీ అభివృద్ధి చెందవు. అందువల్ల కొత్త సాంకేతిక పరిజ్ఞానం చేపట్టడానికి అయ్యే భారాన్ని ఇప్పటి వరకు అభివృద్ధి చెందిన దేశాలు కొంత భరించాలనేది ప్యారిస్ ఒడంబడికలోని అవగాహన. శిలాజ ఇంధ న వాడకాన్ని తగ్గించడానికి కూడా కొంత ఈ దేశాలు గడువు కోరడంలో తప్పేమిటి? ఈ మాత్రం దానికి అమెరికా ఒక్కటే భూభారాన్నంతా మోస్తున్నట్టు ట్రంప్ చెప్పుకొంటున్నాడు. ప్యారిస్ ఒడంబడిక అమలు చేయడం వల్ల ఒక్క వర్ధమాన దేశాలకే కాదు, పారిశ్రామిక దేశాలకూ ప్రయోజనకరమే. మొత్తం భూగోళమే నివాసయోగ్యంగా ఉండనప్పుడు అమెరికాకు ఒరిగేదేమిటి? పారిశ్రామిక దేశాలు తమ దేశంలోని ప్లాస్టిక్ చెత్తనంతా భారత్ వంటి బలహీనదేశాలకు తరలిస్తున్నాయనేది సత్యం. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే, జర్మనీ, జపాన్ మొదలైన దేశాలకు భారత్ చెత్తకుప్పలా మారింది. బడా దేశాల నుంచి ప్లాస్టిక్ చెత్తను స్వీకరించే పది బడుగు దేశాలలో భారత్ ఒకటి. గతంలో ఈ చెత్తను దిగుమతి చేసుకోవడంపై నిషేధం విధించినప్పటికీ, అందులో లొసుగులు పెట్టింది కేంద్ర ప్రభుత్వం. మళ్ళా ఇటీవల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తానని అంటున్నది. తాను పర్యావరణవాదినని ట్రంప్ చెప్పుకోవడం 21వ శతాబ్దపు అతి పెద్ద హాస్యోక్తిగా చెప్పుకోవచ్చు. తాను అధికారానికి వచ్చీ రాగానే అన్నిరకాల కాలుష్యాన్ని అరికట్టడానికి అంతకు ముందు అమలులో ఉన్న నిబంధనలన్నీ పాతరేసిన ఘనత ట్రంప్‌ది. 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించే స్వచ్ఛ ఇంధన ప్రణాళికను రద్దు చేశాడు. పరిశ్రమలపై ఉన్న వాయు కాలుష్య నిబంధనను గాలికి వదిలాడు. వన్యమృగాల, పక్షుల రక్షణ నిబంధనాలను కాలరాచాడు. అడవులు నాశనమైనా పరిశ్రమలే ముఖ్యమనే విధానాలు అవలంబిస్తున్నాడు. ట్రంప్ 80కి పైగా పర్యావరణ పరిరక్షణ నిబంధనలను రద్దు చేయడ వల్ల భూగోళానికే ప్రమాదకరం.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### కాకినాడ కలక్టర్ డి.మురలీధర్ రెడ్డి



కాకినాడ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతనీ, దీనిని విస్తృత స్థాయిలో అవగాహన కల్పించే విధంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. అక్టోబర్ 2వ తేదీన ప్రారంభించిన ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా శుక్రవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ నుండి యం.పి.డి.ఓ. కార్యాలయం వరకు పర్యావరణ పరిరక్షణ పై ఏర్పాటు చేసిన ర్యాలీని కలక్టర్ మురళీధర్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ మండలం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో కలక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతీ రోజు 26 వేల టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నాయన్నారు. దీనిని రీసైక్లింగ్ చేయడం ద్వారా 93 శాతం ఇతర అవసరాలకు వినియోగించుకునే సౌలభ్యం ఉందన్నారు. మనం నిరంతరం వినియోగించే ప్లాస్టిక్ ను నిరుపయోగంగా పదిలేస్తున్నామన్నారు. దీని వల్ల ఎటువంటి ఉపయోగం జరుగకపోగా , పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్రతీ ఇంటిలో తాము

వినియోగిస్తున్న ప్లాస్టిక్ డబ్బాలు, ఒక డస్ట్ బిన్ లో వేయాలని, కూరగాయలు తరగగా మిగిలిన తడి వ్యర్థాలను వేరొక డస్ట్ బిను వినియోగించాలన్నారు. స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ను రీసైక్లింగ్ చేసి ఇతరేతర ఉత్పత్తులను చేసే విధంగా కార్యాచరణ ఉన్నందున వీటిని సేకరించడానికి ఒక కేజీ ప్లాస్టిక్ కు ఒక కేజి బియ్యం ఇచ్చే విధంగా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దీని కోసం జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలక్టర్ తెలిపారు. కేజి ప్లాస్టిక్ కు కేజి బియ్యం ఇవ్వడానికి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి భాస్కర్ రెడ్డి, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఎస్ఇ గాయత్రి దేవి, జిల్లా పరిషత్ సిఇఓ యం.జ్యోతి, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఆర్.డబ్ల్యూ.ఎస్. కోఆర్డినేటర్ అప్పారావు, కాకినాడ యం.పి.డి.ఓ. నారాయణ మూర్తి, తహశిల్దార్ వేముల మురళీకృష్ణ, ఆల్ ఈజ్ వెల్ కోఆర్డినేటర్ కిషోర్, రావూరి వెంకటేశ్వరరావుతో పాటు పెద్దఎత్తన పర్యావరణ హితులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంగర్భంగా ప్లాస్టక్ తీసుకొని వచ్చిన వారికి దానికి సరిపడే బియ్యాన్ని అందించారు. అదే విధంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లను వినియోగించకుండా గుడ్డ, జనప నారతో తయారు చేసిన సంచులనే వినియోగించాలని వీటిని ప్రదర్శించారు.



*52వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో భాగంగా నర్సీపట్నం గ్రంథాలయాధికారి యన్. రాజుబాబు పద్యపఠన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసినట్లు తెలిపారు.*

## రాష్ట్రస్థాయి క్రీడలకు వేచలం విద్యార్థులు ఎంపిక



దేవరాపల్లి : మండలంలోని వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఇటీవలే జిల్లాస్థాయిలో వై.ఎస్. ఆర్ గేమ్స్ ఫెడరేషన్ లో జిల్లా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి క్రీడలకు అండర్ 17 విభాగంలో తైనాల నాయుడు త్రిబుల్ జంప్, బొబ్బిలి మౌనిక 400 మీటర్ల పరుగు పందెంకు అలాగే అండర్ 14 విభాగంలో రెడ్డి భారతి లాంగ్ జంప్, గుత్తుల చందన దుర్గ హైజంప్, క్రీడలలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడేందుకు అర్హత సాధించారని ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఈర్లె గోవిందరావు తెలిపారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు జరిగే ఈ క్రీడలకు విద్యార్థిని విద్యార్థులు గుంటూరు వెళ్ల నున్నట్లు తెలిపారు. క్రీడలలో చక్కటి నైపు ణ్యాన్ని చూపి అటు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్. తమ్ముడు నాయుడు, ఇటు పాఠశాల కు చక్కటి పేరు ప్రత్యర్థులు తీసుకువచ్చి నందుకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు తోపాటు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వేచలపు శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, గ్రామ పెద్దలు వారికి అభినందనలు తెలియజేశారు.

## నిర్మాణపు పనులు డిసెంబరు నెలాఖరునాటికి పూర్తి చేయండి

### ఐటిడి ఏపిఓ డికె.బాలాజీ



పాడేరు : ఏజెన్సీలో రహదారులు, భవన నిర్మాణాలు పనులను డిసెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి డి. కె. బాలాజీ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన కార్యాలయంలో గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులతో 2017-18 నుంచి 2019-20 వరకు మంజూరైన స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్, ఉపాధిహామీ మెటీరియల్ కాంపోనెంట్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 లో రూ.3.97 కోట్లుతో 4 పనులు, 2018-19 లో రూ.15.20 కోట్లతో 20 పనులు 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.22.10 కోట్ల 39 పనులు మంజూరు చేసామని స్పష్టం చేసారు. రూ.24.08 కోట్లతో 100 పాఠశాలలకు ప్రహారీ గోడలు మంజూరు చేసామని చెప్పారు.రూ.62.50 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధులు అందుబాటులో ఉన్నాయని వాటిని పూర్తిగా ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రణాళికా బద్దంగా బిటి రోడ్డు నిర్మాణాలు చేపట్టి వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రతీ మండలంలో ఐదు బిటి రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. స్పందనలో రోడ్ల నిర్మాణాలకు అధికంగా వినతులు వస్తున్నా యని, రోడ్లు నిర్మించి రవాణా సదుపాయాలు మెరుగు పరచాలని సూచించారు. పూర్తి చేసిన పనులకు బిల్లు సమర్పిస్తే వెంటనే చెల్లింపులు చేస్తామని చెప్పారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఇఇలు కెవి ఎస్ ఎన్ కుమార్, మురళి, డిఇలు డివిఆర్ఎం రాజు, అనుదీప్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం గొప్పది

### ఐసిడిఎస్ పిఓ ఉమాదేవి

దేవరాపల్లి: ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం ఓ మధుర జ్ఞాపకం స్వచ్ఛమైన మనసుతో చిన్నతనంలో చేసి ఎన్నో చిలిపి పనులు ఎన్నుకొంటే చేష్టలు ఇలా ప్రతిదీ మరిచిపోలేని అనుభూతిని మిగులుస్తాయి. అని ఐసిడిఎస్ పిఓ ఆర్. ఉమాదేవి అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని వెలుగు కార్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కైరలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోని, వేచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నాగయ్య పేట పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని అందువలన ప్రతి ఒక్కరికి బాల్యంలోనే చక్కని విద్యాభ్యాసం అందించినట్లయితే ప్రతి ఒక్కరి జీవితంలాలో ఆనందమయంగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బి.డి.తిలక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కే. హైమావతి, జి. కృష్ణ కుమారి అంగన్వాడి బోదకరాలులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స.హ. చట్టంతో పారదర్శకత సాధ్యం

### సమాచార హక్కు ఐక్యవేదిక మండల అధ్యక్షులు కె వి రమణ

దేవరాపల్లి : సుప్రీంకోర్టుతో సహా సి జే ఐ ప్రధాన న్యాయమూర్తి కార్యాలయం ఆర్ టి ఐ పరిధిలోకి వస్తాయని సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పును వెల్లడించడం యావత్తు దేశం హర్షించదగ్గ విషయమని సమాచార హక్కు ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కె.వి. రమణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ తీర్పుతో సమాచార హక్కు సుప్రీమ్ అని వెల్లడైంది ఇంత మంచి చట్టాన్ని పౌరులందరూ తెలుసుకోవాలని దీని ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుంది. ఈ తీర్పు వలన న్యాయమూర్తుల నియామకాలోను పారదర్శకంగా ఉంటుంది. ఈ తీర్పే న్యాయవ్యవస్థ పారదర్శకతకు నిదర్శనం అని ఈ తీర్పుతో సామాన్యులకు న్యాయస్థానం పై మరింత నమ్మకం గౌరవం పెరుగుతుంది చట్టాలపై అవగాహన సామాన్యుల్లో మరింత పెరుగుతుందని, ఈ విషయాన్ని సుప్రీం కోర్టు వరకు తీసుకువెళ్లిన కార్యకర్త అగర్వాల్ నవంబర్ 11 2007 వ సంవత్సరం జడ్జిల ఆస్తుల వివరాలు సమాచారం ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా సుప్రీంకోర్టు వెళ్లారు.

ఇన్నాళ్లకు ఈ విజయం చేకూరిందని ఆయన అగర్వాల్ కు అభినందనలు తెలుపుతూ ఇటువంటి ప్రజా ప్రయోజనాలకు కలిగే విషయంలో త్వరితగతిన తీర్పులు వస్తే ఇంకా బాగుంటుంది అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విశాఖ పోర్టు ట్రస్టు ఆధ్వర్యంలో ఐదురోజులు శిక్షణా కార్యక్రమం



విశాఖపట్నం : పోర్టు ట్రస్టు ఆధ్వర్యంలో కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ (సిబిఆర్ఎన్)అత్యవసర కార్య నిర్వహణ ప్రాథమిక శిక్షణా కార్యక్రమం ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఐదు రోజుల పాటు నిర్వహించారు. ఎగుమతులు దిగుమతులలో కీ లకమైన పాత్రను పోషిస్తున్న పోర్టులకు దేశంలో అత్యంత విలువైన ఆస్తులు, మానవవనరులను కలిగి ఉన్నాయి. ఇటువంటి విలువైన సంస్థలను కాపాడుకోవడం ముఖ్యంగా కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ దాడుల నుంచి పోర్టు ఆస్తులకు మానవవనరులకు రక్షణ కల్పించడమనేది అత్యంత ఆవశ్యకమైన అంశం. సిబిఆర్ఎన్ ప్రమాదాలు మానవతప్పిదాల వల్ల కావచ్చు, ప్రమాదవశాత్తు కావచ్చు లేదా తీవ్రవాదుల దాడుల వల్లనైనా జరగే అవకాశం ఉంది. ప్రమాద సమయాల్లో అత్యవసరంగా స్పందించేందుకు అనువుగా నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రత్యేకమైన శిక్షణను రూపొందించారు.ఎన్ డి ఎమ్ఏ, ఐఎన్ఎం ఏ ఎస్( ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ అండ్ అలైడ్ సైన్సెస్ అండర్ డిఆర్ డిఏ) ఎన్ డిఆర్ ఎఫ్, ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ లోని నిపుణులు, సీనియర్ శాస్త్రవేత్తలు కలిసి ఈ శిక్షణా కార్యక్రమానికి రూపకల్పన చేశారు. ఈ శిక్షణా కార్యక్రమాలను అన్ని మేజర్ పోర్టులలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా విశాఖ పట్నం పోర్టు ట్రస్టులో సీఐఎస్ ఎఫ్ , ఎన్ డిఆర్ ఎఫ్, వంటి బ ృందాల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ ను నిర్వహించారు. ముఖ్యంగా కెమికల్ లేదా రసాయనాల దాడులు జరిగినప్పుడు తక్షణమే ఏ విధంగా స్పందించాలి, ప్రమాదం బారిన పడిన సిబ్బందిని ఏ విధంగా రక్షించుకోవాలి, రసాయన ప్రభావాన్ని ఏవిధంగా తగ్గించాలి అసలు రసాయన దాడి జరిగిందా లేదా అనే విషయాన్ని ఎలా గుర్తించాలి అనే అంశాలపై పోర్టు డాక్ యార్డ్ లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సిఐఎస్ ఎఫ్ కు చెందిన ముప్పై మంది సుశిక్షితులైన సిబ్బంది ఈమాక్ డ్రిల్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విశాఖ పట్నంపోర్టుట్రస్టు హ్యూమన్ రిసోర్స్ మెనేజ్ మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. పోర్టు ఉన్నతాధికారులు భద్రతా సిబ్బంది, వైద్య బ ృందాలు, పోర్టు అగ్నిమాపక సిబ్బంది ఈ మాక్ డ్రిల్ లో పాల్గొన్నారు. ఈఏడాది జూన్ మాసంలో సిబిఆర్ఎన్ కార్యక్రమాన్ని రూపొందించిన తరువాత తూర్పు తీరంలో ఈ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు పాల్గొని మాక్ డ్రిల్ ను వీక్షించారు.

# భాషా శాస్త్రవేత్త ఆదిరాజు వీరభద్రరావు జయంతి (నవంబర్ 16)




ఈయన 1890 నవంబర్ 16న ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. చిన్నవయసులో ఉన్నప్పుడే తండ్రి లింగయ్య మరణించాడు. తల్లి వెంకమాంబ ఇతన్ని మంచి చదువు చదివించాలని తలచి దూరపు బంధువైన రావిచెట్టు రంగారావు ను ఆశ్రయించింది. రావిచెట్టు ప్రోత్సహం, సహాయంతో ఆదిరాజు చాదర్ ఘాట్ ఉన్నత పాఠశాల నుండి విద్యనభ్యసించి, రావిచెట్టు రంగారావు ఇంట్లో నెలకొల్పిన శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం గ్రంథాలయానికి తొలి గ్రంధపాలకునిగా ఆదిరాజు వీరభద్రరావు నియమితులైనరు.

1908లో కోమర్రాజు లక్ష్మణరావు యొక్క విజ్ఞాన చంద్రికా మండలి హైదరాబాద్ నుండి మద్రాసుకు తరలి వెళ్లవలసి వచ్చిన తరుణంలో లక్ష్మణరావు విజ్ఞప్తి మేరకు వీరభద్రరావు కూడా మండలిలో పనిచేయడానికి మద్రాసు వెళ్లారు. మండలిలో పనిచేస్తున్న సమయంలో అనేక ప్రసిద్ధ రచయితలు, కవులు, పండితులు మరియు పరిశోధకులతో పరిచయం ఏర్పడింది. లక్ష్మణరావు చే ప్రభావితుడై ఆయన మార్గదర్శకత్వంలో చక్కని పరిశోధకునిగాను, బాధ్యతాయుత రచయితగాను శిక్షణ పొందాడు.

1914లో హైదరాబాద్ కు తిరిగి వచ్చి మహబూబ్ కళాశాలలో తెలుగు ఆచార్యునిగా నియమితుడయ్యాడు. ఆ తరువాత చాదర్ ఘాట్ ఉన్నత పాఠశాలలోనూ, నారాయణగూడా లోని బాలికొన్నత పాఠశాలలోనూ తెలుగు పండితునిగా పనిచేసారు. మర్రి చెన్నారెడ్డి ఇతని శిష్యులలో ప్రముఖుడు. 1921లో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వికాసానికి ఆంధ్ర పరిశోధక మండలి దానికి కార్యదర్శిగా ఆదిరాజు పనిచేసారు. ఆ సంస్థ తెలంగాణ లోని పలు చరిత్రాత్మక ప్రదేశాలు, శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు సేకరించి తెలంగాణ శాసనాలు పేరిట పెద్ద గ్రంధాన్ని ప్రచురించుటలో ఆదిరాజు కృషి నిరూపమానమైనది. కాకతీయ రాజ్య పతనంతరం ఓరుగల్లు ను ఏలిన సీతాపతి చరిత్రను వెలువరించారు. తెలంగాణ 9 జిల్లాల చరిత్రను భాగ్యనగరం గ్రంథాలను కూడా రచించారు. ఈయన శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో లైబ్రేరియన్ గా, కార్యదర్శిగా, అధ్యక్షునిగా పనిచేసారు. విజ్ఞాన చంద్రిక గ్రంథమాల కార్యాలయ ప్రముఖుడిగా, ఆంధ్ర జనసంఘం కార్యవర్గ సభ్యుడిగా, లక్ష్మణరాయ పరిశోధక మండలి కార్యదర్శిగా ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపక సభ్యుడిగా, ఆంధ్ర చంద్రికా గ్రంథమాల ప్రధాన సంపాదకుడిగా, విజ్ఞాన వర్ధిని పరిషత్ సభ్యునిగా, సంగ్రహాంధ్ర విజ్ఞాన కోసం ప్రధాన సంగ్రహకుడిగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యునిగా ఈయన తన సేవలు అందించాడు. అలనాటి దక్కన్ రేడియోలో తెలుగులో మొట్టమొదటి ప్రసంగం చేసిన ఘనత ఇతనికి దక్కింది. ఈయన 1973 సెప్టెంబర్ 28న మరణించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

## స్వయంభూ విఘ్నేశ్వరస్వామికి టేకు సింహాసనం బహుకరణ



విఘ్నేశ్వరస్వామికి బహుకరించిన సింహాసనంతో దాతలు సతీష్, జ్యోతిర్మయి దంపతులు

చోడవరం : పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి వారి ఉత్సవ మూర్తుల అధిస్టానానికి చోడవరంకు చెందిన ప్రముఖ వైద్యులు సతీష్, జ్యోతిర్మయి దంపతులు టేకు సింహాసనంను శుక్రవారం బహుకరించారు. కార్యసిద్ది విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక ఉత్సవాలు, గణపతి నవరాత్రి సమయాలలో ఈ యొక్క సింహాసనంను వినియోగించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, వెంకటరావు తెలిపారు. దేవాదాయశాఖ ఈవో యస్.వి.వి. సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయిట్రస్ట్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరం



అనంతగిరి : శ్రీ సత్యసాయి ట్రస్ట్ సహకారంతో శుక్రవారం అనంతగిరి ప్రభుత్వ గిరిజనసంక్షేమపాఠశాల బాలిక1 పాఠశాలలో లో దంత వైద్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు, 226 మంది పాఠశాల విద్యార్థినులకు, వైద్యపరీక్షలు నిర్వహించి 38 మంది విద్యార్థినిలకు దంతవ్యాధికి గురి అవుతున్నట్టు వైద్యులు తెలిపారు దంతవ్యాధితో భాధపడు చున్నవారి దంతాలను తొలగించి చికిత్స అందించినట్టు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి ట్రస్ట్ వైద్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం



పెందుర్తి : వైఎస్ఆర్‌సిపి టీయుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, కడప జిల్లా కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి విశాఖపట్నం చేరుకొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు ఏవిధంగా అమలు జరుగుతున్నాయో తెలుసుకునేందుకు ఆయన శుక్రవారం విశాఖ నగరానికి చేరుకున్నారు ఈ సందర్భంగా ఎస్ ఆర్ సీపీ నాయకులు డి ఎన్ రెడ్డి ఆయనే: విశాఖ ఎయిర్పోర్టులో గౌరవంగా కలుసుకొని ఆర్టీసీ కార్మిక సమస్యలపై సమస్యలు: రవీంద్రనాథ్ దిష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డి ఎన్ రెడ్డి: మాట్లాడుతూ ఆర్టీసీ కార్మిక కార్మికుల సంక్షేమానికి: ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఎంత కృషి చేస్తున్నారు. దీని వలన కార్మికుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు గోవింద, పట్నాయక్ , మంత్రి రాజశేఖర్ పాల్గొన్నారు.

## పరవాడలో పైడిమాంబ వాకర్స్ శ్రమదానం



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో పైడిమాంబవాకర్స్ శ్రమదానం చేపట్టారు.స్దానికింగా గల పైడిమాంబ అలయ ప్రాంగణంలో అపరశుభ్రంగా మారింది. అలయానికి ఇరువైపులా పిచ్చిమెక్కలు పెరగడంతో విషసర్పాలు బెడద ఎక్కువైపోయింది. దీనిపై పైడిమాంబ వాకర్స్ స్పందించారు.అలయపరిసర ప్రాంగణంలో మరియు అలయ ఇరువైపులా ఉన్న పిచ్చిమెక్కలును తొలిగించి శుభ్రము చేసారు.దీనిపై స్దానికులు హర్షం వ్యక్తము చేసారు. ఈకార్యక్రమంలో గండి సత్తిబాబు, పైల అక్కునాయుడు, గండిశ్రీను, పైలనాయుడు, చుక్కనమో, సిరపురపు అక్కునాయుడు, రెడ్డి అప్పారావు, రెడ్డిసాయి మరియు పైడిమాంబవాకర్స్ ప్రతినిదిలు తదితరులు పాల్గొన్నారు.

### ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

## ఈనెల 17న అభినందన సభ

### సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి గొలగాని కిషోర్‌కుమార్




విశాఖపట్నం: ఆల్‌ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17వతేదీ ఆదివారం శ్రీకాకుళంలో జరగబోవు అభినందన- సన్మాన సభను విజయవంతం చేయాలని, సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది కిషోర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం అభినందనసభ కార్యక్రమాలు వివరిస్తూ విజెఎఫ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల వారిని గుర్తించి నలుగురు మాజీ న్యాయమూర్తులకు ఉన్నత చదువులు ఇవ్వడం అభినందనీయ మన్నారు. మాజీ న్యాయమూర్తులు వి.ఈశ్వరయ్య, రాజా ఇలాంగో, రెడ్డి కాంతారావు, అంబటి శంకర నారాయణలను సన్మానించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 10వేల మంది హాజరవుతారన్నారు. దేశవ్యాప్తంగా వున్న ముఖ్య బీసీ నాయకులు కూడా సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రులు ధర్మాన కృష్ణదాస్, బొత్స సత్యన్నారాయణలు విచ్చేయుచున్నట్లు తెలిపారు.

భవిష్యత్తులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కూడా సన్మానిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలంతా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో వేగి బాబూరావు, మొల్లి సింహాద్రి, మొల్లి చిన్నారావు, ఎస్.నాగేశ్వరరావు, బలరాం, సత్యన్నారాయణ, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఉత్సాహంగా గ్రంధాలయ వారోత్సవాలు



చోడవరం శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు, పాఠకులు

చోడవరం : చోడవరం పట్టణంలోని కోపరేటివ్ కోలనీలోని శాఖా గ్రంధాలయంలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఉత్సాహంగా జరుగు తున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన,1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు మ్యూజిక్ ఛైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఎస్.జితేంద్ర 1వ, ఆర్.శ్రీధర్ 2వ, జి.శ్రీకర్ 3వ స్థానంలలో నిలచి బహుమతులు గెలుచు కున్నారు. గ్రంధాలయాధికారిణి ఎం.ఎస్. ఎల్, జోగీశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లతా, వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యాలయంలో ఉత్సాహంగా బాలల దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం: భీమిలి మండలం, తిమ్మాపురం, విజ్ఞాన్ విద్యాలయంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్ పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో, ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ఈ నెల 12న మంగళవారం నిర్వహించిన "ఫ్యాబ్రిక్ హేండ్ బ్యాగ్ మేకింగ్ అండ్ పెయింటింగ్"లో వెయ్యికి పైగా విద్యార్థులు పాల్గొని తొంబయ్ నిముషాలలో సంచులు తయారుచేసి ప్రపంచ రికార్డు కైవసం చేసుకొన్నారు. విడబ్ల్యూఆర్ఓ ఎండి రాంబాబు, పాఠశాల ఇడి యన్.శ్రీకాంత్, ప్రధానోపా ధ్యాయులు యమ్ పద్మావతి, కె.ప్రసాద్ చంద్ర సమక్షంలో ప్రపంచ రికార్డును ప్రకటించారు. బుధవారం లక్ష్మణ్ వర్మ మరియు బృందం ఆధ్వ ర్యంలో స్పెక్ట్రమ్ మిషన్ నిర్వహించిన సి ఆర్ పి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ఆకస్మిక హృద్రోగ సమస్యలకు ప్రథమ చికిత్సపై శిక్షణ పొంది అవగాహన పెంచుకున్నారు. లయన్స్ క్లబ్ నిర్వహించిన పోటీలలో 40 మంది విద్యార్థులు పాల్గొని, ఉపన్యాస, వైజానిక వస్తు ప్రదర్శన, వస్త్రధారణ, గణిత సామర్థ్యము, జానపద నృత్యము, జానపద గీతములలో 17 మంది విద్యార్థులు విజేతలుగా నిల్చి బహుమతులు పొందారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయండి

### అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి



కొయ్యూరు : అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి భర్త శివ ప్రసాద్ తో కలిసి, శుక్రవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని కలవడం జరిగింది అన్నారు. ఆయనతో మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమస్యలను తెలిపి, వాటి పరిష్కారంకు కృషి చేయాలని కోరామన్నారు. ముఖ్యంగా రోడ్లు, బ్రిడ్జీలు, విద్య, వైద్యం కోసం నిధులు మంజూరు చేసి, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కొరగా. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ, గిరిజన ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని, అభివృద్ధికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారన్నారు.

## చంద్రబాబు మహానటుడు : వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు



మద్దిలపాలెం : చంద్రబాబు మహా నటుడు చంద్రబాబు ఇసుక దీక్ష కు స్పందన లేదు కేవలం 8 మంది ఎమ్మెల్యేలు దీక్షకు వచ్చారు ఆఖరికి పవన్ కూడా దీక్షకు రాలేదు టిడిపి ఎమ్మెల్యేల్లో 1/3 గాని, సగం మంది ఎమ్మెల్యేలు గాని టీడీపీ నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందివీరు తమదే అసలు అయిన టిడిపి అని ప్రకటించుకునే అవకాశం ఉందిఈ గ్రూప్ ఆ తర్వాత వేరే పార్టీలో కలిసిపోతుందిబిజెపి తో చెలిమికి బాబు తహ తహలాడుతున్నారునాగపూర్ వెళ్లి రహస్యంగా ఆర్ ఎస్ ఎస్ నేతలతో సమావేశం అయ్యారుఉచిత ఇసుకను ప్రజలకు ఇవ్వలేదు..ఆ పార్టీ నేతలకే ఇచ్చారు బ్లూ ఫ్రాగ్ సంస్థ కృతిమ ఇసుక కొరతను సృష్టించింది..దీని పై విచారణ జరుగుతోందిఅమరావతి అభివృద్ధి దేవతావస్త్రం లాంటిదిఅమరావతి చంపేసారని అంటున్నారు.. అసలు అమరావతి ఎక్కడ ఉంది అమరావతిలో ఒక్క శాశ్వతనిర్మాణంఅయినాచేశారా...విదేశాల్లో చంద్రబాబుకి పరపతి లేదు..ఆయనకు మతి భ్రమించిదని చాలా మంది ఆరోపణలు చేశారు బిసిలకు చంద్రబాబు అన్యాయం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లోన్లుకు ఇంటర్వ్యూలు



- ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి

దేవరాపల్లి : ఇటీవలే ఎస్ సి, బిసి, ఓసి, కి చెందిన కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఈ నెల19 తేదీ నుంచి 22వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి, శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని అలాగే అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఏపీజీవీబీ గవరవరం బ్యాంకులో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 20వ తేదీన ఏపీజీవీబీ దేవరాపల్లి బ్యాంకులో దరఖాస్తు చేసుకున్న వారికి 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు యూకో బ్యాంకు లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. దీంతోపాటు డి.సి.సి.బి దేవరాపల్లిలో దరఖాస్తు చేసుకున్న ఎక్కడ ఒంటి గంట నుంచి 5 గంటల వరకు ఇంటర్వ్యూలు జరగనున్నాయి అన్నారు. 22వ తేదీన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎమ్. అలమండ బ్యాంకులో దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

## నేడు వైయస్అర్ కరుణ తరంగిని చెక్కులు పంపిణీ

- తిక్కవానిపాలెం గెస్టుహౌస్‌లో నాయకులతో సమావేశం
- వైసీపీ సీఈసీ సభ్యులుపైల శ్రీనువాస్



పరవాడ: పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం (ఎండిఓ ఆఫీసు) వద్ద వైఎస్సార్ కరుణ తరంగిని(ఆర్.ఈ. సి.ఎస్) చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని నేడు నిర్వహిస్తామనీ వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువాసురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అధీప్ రాజ్ హాజరుఅవుతారనీ తెలిపారు. అనంతరము తిక్కవానిపాలెం వద్ద గల గెస్టుహౌస్ లో పరవాడ మండలం లో గల వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతో రాబోవు స్థానికసంస్థలు ఎన్నికలు,గ్రామాల్లో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు, సమస్యలు పై గ్రామ పంచాయతీ ల వారీగా సమీక్షలు నిర్వహిస్తారుఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల నాయకులు, కార్యకర్తలు అందరూ విధిగా పాల్గొని విజయవంతము చేయాలని పైల శ్రీనువాస్ కోరారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి



పెందుర్తి : రోడ్డు ప్రమాదాల్లో ఏ యొక్క ప్రాణం పోకుండా, చిరు వ్యాపారస్తులకు, నష్టం కలగకుండా,పెందుర్తి నుంచి గోపాలపట్నం వెళ్లే ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు చేపడతామని పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి ఆధిప్ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. వేపగుంట ప్రాంతంలో ఎమ్మెల్యే ట్రాఫిక్ పోలీసులు కలిసి నాలుగు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ సమస్యపై ఆయన రోడ్డు పక్కన ఉన్న చిరు వ్యాపారస్తుడు కలిసి ఆయన మాట్లాడారు. మీ వ్యాపారం ఇబ్బంది లేకుండా ... ట్రాఫిక్ సమస్యలు రాకుండా రోడ్డు విస్తరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు నాగేశ్వరరావు. ఆదిరెడ్డి మురళి. ముమ్మణ దేవుడు ట్రాఫిక్ సీఐ ఉమ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ గృహాలకు స్థల పరిశీలన



కాశీపట్నం గ్రామంలో వైయస్సార్ ఇండ్లు గురించి స్థల పరిశీలన

అనంతగిరి : మండలంలో గల కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో వైఎస్ఆర్ పక్కా గృహ నిర్మాణం కొరకు గిరిజన పేదలకు స్థల పరిశీలన చేశారు. సర్వే నెం 22/8లో 1.19 ఎకరాలు ప్రభుత్వ భూమిను లబ్దిదారులకు ఇల్లు నిర్మాణంకు గాను ప్రభుత్వా దేశాలు మేరకు స్థలాలు కేటాయించినట్లు సర్వేయర్ దిలీప్ కుమార్ విఆర్వో మానవతి తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు పంపిణీ




అనంతగిరి : అనంతగిరి మండలంలో లోగల కొండిబ పంచాయితీ, ముమ్వమవలస ఎంపిపి పాఠశాలలో లైన్స్ క్లబ్ సభ్యులు డీకే దివాకర్ ,మంత్రి జగన్నాధరవుసహకారంతో యూ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి నరాజి మల్లేశ్వరావుపాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో 40మంది గిరిజన పేద విద్యార్థులకు ఉచితముగా 100 నోట్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థుల నుద్దేశించి లైన్ క్లబ్స్ సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థులందరు ఉపాధ్యాలు చెప్పినట్టు బుద్ధిగాచదువుకొని విజ్ఞానవంతులు అవ్వాలని అప్పుడే పేదరికానికి తరిమికొట్టే శక్తి వస్తుందని బడిమానకుండా ప్రతిరోజు బడికి వచ్చి బుద్ధిగా చదువుచదువుకోవాలని విద్యార్థులకు బోధించారు.

## రైవాడ జలాశయంలో చేప పిల్లలు విడుదల చేసిన ప్రభుత్వ విప్ బూడి

దేవరాపల్లి : రైవాడ జలాశయంలో మత్స్యకారులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మత్స్యశాఖ అధికారులు 3 లక్షల 50 వేల చేపపిల్లలను మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు చేతులమీదుగా చేపపిల్లలను శుక్రవారం విడుదల చేశారు.

## 'ఎన్‌రిచ్' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో
# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం : 'ఎన్‌రిచ్' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకా నగర్‌లో వున్న పబ్లిక్ లైబ్రరీలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మధురంగాస్ మరియు ఎన్‌జిఓస్ కాలనీ, అక్కయ్యపాలెం హై స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు మరియు క్విజ్ పోటీలు జరిగాయి. గెలిచిన వారికి ప్రైజెస్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ విచ్చేశారు.

ఈ సందర్భంగా మాధవ్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ, జాతిపిత గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్‌సింగ్ వంటి వారు బ్రిటీష్ వారితో పోరాటం ఎలా చేశారు. చక్కగా వివరించారు. ఫౌండ్ ప్రెసిడెంట్ తిలక్ పట్నాయక్ మాట్లాడుతూ నేటి తరం పిల్లలు చెడుమార్గంలోకి వెళ్ళకూడదని, సంస్కృతి సంప్రదాయాలను, పెద్దలను గౌరవించాలి అని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో వై.రామారావు(బ్యాంక్ ఆఫ్ ఇండియా), పి.రంగచార్ (జివియంసి), సంస్థ సభ్యులు ఓంకార్, డి.సత్యనారాయణ, కుప్పిలి సురేష్‌కుమార్, వేముల భాస్కరచారి తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు
# జీతాలు ఇవ్వాలంటూ ఎండీ ఛాంబర్ వద్ద ధర్నా
### తక్షణం జీతాలు మంజూరు చేయాలని గుర్తింపు యూనియన్ నాయకులు డిమాండ్


ఎండి చాంబరు వద్ద ధర్నా చేస్తున్న గోవాడషుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, యూనియన్ నాయకులు

చోడవరం : గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో కార్మికులకు జీతాలు వెంటనే ఇవ్వాలంటూ శుక్రవారం మధ్యాహ్నం కార్మికులు ధర్నా నిర్వహించారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఫ్యాక్టరీ ఎం.డి. చాంబర్ వద్ద కార్మికులు వివిధ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు మాట్లా డుతూ గత మూడు నెలలకుపైగా జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని, వెంటనే జీతాలు చెల్లించాలని యాజమాన్యంను డిమాండ్ చేశారు. అలాగే ఫ్యాక్టరీలో డాక్టరు నియా మకం చేపట్టాలని, కార్మికులకు వైద్య సదుపాయం చేపట్టాలంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జామిశెట్టి శ్రీను, ప్రకాష్, దేవరపల్లి చంటి, పి.శంకర్‌రావు, ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా డొక్కా సీతమ్మ ఆహార శిబిరం ప్రారంభం



భీమునిపట్నం : తగరపువలసలో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భవన నిర్మాణ కార్మికుల ఆకలి తీర్చడానికి డొక్కా సీతమ్మ ఆహార శిబిరం ను భీమిలి నియోజకవర్గ పరిధిలో తగరపువలస కూడలిలో జనసేన నాయకులు అలీవర్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలీవర్ రాయ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈశ్వర్ రెడ్డి, సతీష్ తదితర జనసైనికులు సహకారంతో నిర్వహించిన శిబిరం కు భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**విశాఖపట్నంలో గలా బోస్టన్ స్కూల్ ని ప్రముఖ సంఘ సేవకురాలు దువ్వాడ లక్ష్మి భార్గవి సందర్శించడం జరిగినది. వారితో పాటు బ్రమహాహకుమారి రామా రావడం జరిగింది. చిన్నతనం లోనే వీళ్ళు నేర ప్రవ ృత్తి ఎలా అలవాటు చేసుకున్నా రన్న దానిమీద జైల్ సూపరిండెంట్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే పిల్లలకి కౌన్సిలింగ్ చెయ్యడం జరిగింది అలాగే ఈ కార్యక్రమం లో జైల్ సూపరెండేంట్ మరియు పెద్దలు పాల్గొన్నారు.**



# ప్రాంగణ ఎంపికలలో సత్తా చాటిన ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థులు
### 12.4లక్షల వార్షిక వేతనంతో ఎక్స్ ట్రా మర్క్స్ కంపెనీలో కొలువులకు ఎంపిక : - డా సుగుణారెడ్డి వెల్లడి



కాకినాడ : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో ఐ.ఎం.బి.ఏ., ఎమ్.బి.ఏ, మరియు పి.జి.డి.ఎం, విభాగాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో సత్తా చాటి కొలువులు సాధించారని కళాశాల డైరెక్టర్ డా. ఎన్.సుగుణారెడ్డి తెలిపారు. "ఎక్స్ ట్రా మర్క్స్ కంపెనీ" కి చెందిన మానవ వనరుల అధికారులు కళాశాలకు విచ్చేసి ప్రాంగణ ఎంపికలను నిర్వహించారని,వాటిలో వ్రాత పరీక్షలద్వారా మౌఖిక పరీక్షల ఆధారంగా ప్రతిభ కనబరిచిన 9మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు డా. సుగుణారెడ్డి తెలిపారు. ఎక్స్ ట్రా మర్క్స్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఐ.ఎం.బి.ఏ విభాగం నుండి ఇ.గాయత్రి, ఎం.సాయి శ్రీలత, ఎమ్.బి.ఏ విభాగం నుండి ఎం.శ్రీగంగా, ఎం. మహితాన్వి, ఎన్.సుప్రియ, ఎస్.లావణ్య అలాగే పి.జి.డి.ఎం, విభాగం నుండి పూర్ణిమ కుమారి, డి.మణి, మరియు ఉండవల్లి వీర మణికంఠ అను విద్యార్థులు ఉద్యో గాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. వీరికి వార్షిక వేతనం రూ.12.4 లక్షలు లభిస్తాయని తెలిపారు. ఎంపిక అభ్యర్థులు హైదరాబాద్ లేదా వైజాగ్ నందు గల కంపెనీలలో పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డా. సుగుణా రెడ్డి మాట్లాడుతూ "చదువులలో మెరిశారు-కొలువులు సాధించారని" విద్యార్థులను అభినందించారు. విద్యార్థి పట్ల వ్యక్తి గత శ్రద్ధ,నిరంతరం వారికి ప్రత్యేక శిక్షణ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే క్రమశిక్షణతో కూడిన బోధన విద్యార్థులకు మంచి వార్షిక ఆదాయంతో కొలువులు సాధించ డానికి కారణం అని అన్నారు.

ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ సిబ్బందికి విజేత లైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆస్థాశర్మ, డా.విశాలాక్షి తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# సమాజంలో మంచి విద్యను అభ్యసించడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి
### కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతావిశ్వనాథ్




పెద్దాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఆధునీకరణకు, సమాజంలో మంచి విద్యను అభ్యసించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతావిశ్వనాథ్ అన్నారు. గురువారం పెద్దాపురం మట్టే ఆదినారాయణ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణలో బచ్చు ఫౌండేషన్ ప్రోత్సాహంతో బాలల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కుంచే స్వర్ణలత అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ వంగా గీత మరియు సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గీత మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే రోజుల్లో ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ పిల్లలు విద్యను అభ్యసించి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రభుత్వం అమ్మ ఒడి పథకం ద్వారా తల్లిదండ్రులకు ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. రాష్ట్రం, దేశంలో వనరుల అభివృద్ధి ముఖ్యమని ఇందులో భాగంగానే విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కొంతమంది యువత దీనిని తప్పుగా ఉపయోగిస్తున్నారని, ఇది నేరమని అన్నారు.నేటి సమాజంలో యువతకు సాంకేతిక ఆలోచన మంచి ఆస్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో దవులూరి దొరబాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పెద్దాపురం నియోజకవర్గాన్ని అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్ది ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలను సాకారం చేద్దామని అన్నారు.బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్దాపురం ఫేసుబుక్ కు అంతర్జాతీయ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. అలాగే స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సేవలు నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బచ్చు ఫౌండేషన్ ద్వారా 50 మంది విద్యార్థులకు నగదును,స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కుట్టు మిషన్ లో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు, అంతర్జాతీయ అవార్డు పొందిన పెద్దాపురం ఫేసుబుక్ వంగలపూడి శివకృష్ణ,పెద్దిరెడ్డి నరేష్ లకు ఎంపీ వంగా గీత మరియు దవులూరి దొరబాబు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బచ్చు రామ్మోహన్ రావు, బచ్చు శ్రీదేవి, దానా యుఎస్ఏ గ్లోబల్ ఛైర్మన్ బచ్చు వెంకటేశ్వరరావు,ఏపీ రెవెన్యూ జేఏసీ ఛైర్మన్ వి.ఎస్ దివాకర్, శాంతి ఒకేషనల్ డైరెక్టర్ డి.శాంతి కుమార్, నళిని, కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, సాయి,కామేశ్వరరావు, ముప్పన వీర్రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.


రంగం ప్రజా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 40మంది కళాకారులచే శ్రీకాకుళం పట్టణం బాపూజీ కళామందిరంలో తెలుగు వెలుగు సంగీత నృత్య రూపకం కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రివర్యులు ధర్మాన కృష్ణదాస్

## ఉత్తర నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు వినతి



మహారాణి పేట : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఉన్న సమస్యలలు మరియు జరగవలసిన అభివృద్ధి పనులను కోసం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ వినయ్ చంద్‌కు వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చిస్తమని కలెక్టర్ హామీ ఇచ్చి నట్లు కె.కె.రాజు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి 2 కోట్లు మంజూరు : ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు



యానాం : యానం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎల్ఈడి నుండి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరైనట్లు ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు స్థానిక ఎర్రాగార్డెన్ లో గల తన స్వగృహంలో ఈ మేరకు స్థానిక విలేకరులతో మాట్లాడారు భీమ్ నగర్,సిద్ధార్థ నగర్, వికాస్ కాలనీ , అంబేద్కర్ నగర్, మెట్టుకూరు, కొత్త పెట ,న్యూ రాజీవ్ నగర ,అయ్యన నగర్ ,గణపతి నగర్ ,దరియాల తిప్ప ,గిరియాంపెట , సావిత్రి నగర్ తదితర గ్రామాల్లోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు.

**రూ 45 లక్షలు రైతు భరోసా మంజూరు**
**జనవరి 6 న రైతులకు లింకింగ్ చానల్ అంకితం**
**మంత్రి మల్లాడి**

యానం నియోజకవర్గంలో ఉన్న 468 మంది రైతులకు యాక్టర్ ఒక్కంటికి ఒక్కొక్కరికి రూ 39-98 వేలరూపాయలు మంజూరైనట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. పుదుచ్చేరి రాష్ట్ర ప్రభుత్వం అందించే 12,500 కేంద్ర ప్రభుత్వం అందించే 6500 లు రైతు భరోసా ఇన్సూరెన్స్ ద్వారా అందించే 20 98 వేలు తో మొత్తం ఒక్క యాక్టర్ కు 39 98 మంజూరు అయింది అన్నారు కనకాల పేట, పరంపేట , ధనియాల తిప్ప తదితర ప్రాంతాల్లోని రైతులకు ఈ భరోసా రాయితీ మంజూరు అయినందుకు తనకు చాలా ఆనందంగా ఉందన్నారు పంట పండించే రైతు కష్టాల తో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాల ద్వారా రైతు మరింత ఉత్సాహంగా పంటలు పండించేందుకు ముందుకు వస్తాడు అని ఆయన అన్నారు ఇకపై ఆర్థిక , ఆకలి చావులు ఉండవని అన్నారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ మంత్రులకు ,అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు జనవరి 6వ తేదీన ఈ మంజూరు అయిన రాయితీ రైతులకు పంపిణీ కి చర్యలు అదేవిధంగా 24 కోట్ల తో వెరపాటు చేసిన లింకింగ్ ఛానల్ రైతులకు అంకితం చేయనున్నట్లు మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు

**ఫ్లవర్ సో వేర్పాటు పై సమీక్ష సమావేశం**

కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో ప్రతి ఏడాది జనవరి 6 నుండి 8 వరకు నిర్వహించే ఫ్లవర్ సో మరింత ఘనంగా నిర్వహించే విధంగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు.స్థానిక జి.ఎం.సి. బాలయోగి క్రీడామైదానంలో నిర్వహించే ఫ్లవర్ సో కీ సంబంధించి ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టనున్నారు యానాం లో 16 వేల కుటుంబాలకు ఒక కుటుం బానికి 10 మొక్కలను అందించి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా గా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించానని ఈ మేరకు బొటానికల్ గార్డెన్ లో మొక్కలను తెచ్చి ప్లాంటేషన్ చేయాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. ఫ్లవర్ సో కి సంబంధించి ఇప్పటికే పూణే ,బెంగళూర్, కడియం, హైదరాబాద్ తదితర రాష్ట్రాల నుంచి మొక్కలను తీసుకొచ్చే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

**ఈనెల 25 న మోడీ ని కలవనున్న మంత్రి మల్లాడి**

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా చేపట్టవలసిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఈ నెల 25న భారత ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు ప్రధానంగా జిఫ్ మెరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు నిధులు .50 సీట్ల మెడికల్ కాలేజ్ . టూరిజం డెవలప్మెంట్ కి నిధులు ప్రాసెసింగ్ ప్లాంట్లకు నిధులు 53 ఎకరాల ఆంధ్రప్రదేశ్ భూమి ని యానాం ప్రాంత ప్రజల త్రాగు నీటి చెరువుల నిమిత్తం విక్రయించిన భూమి ని యానాం ప్రాంతానికి బదలాయింపు చెసెవిదంగా పార్లమెంటు లో జిఓ చేసేవిదంగా తదితర అంశాలపై ప్రధాని మోడీ ని కలిసి నిధులు కేటాయింపు కొరకు కోరనున్నారు.

# యాంత్రీకరణ దిశగా రైతులు అడుగులు వేయాలి



శ్రీకాకుళం : రైతులు వ్యవసాయ యాంత్రీకరణ దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్ర వారం బలగలోగల కుబోటో వ్యవసాయ యాంత్రీకరణ షోరూం వద్ద ధాన్యం కంబైన్డ్ హార్వెస్టర్లు మూడింటిని మంత్రి రైతులకు పంపిణీ చేసారు. రూ.24,73,500 విలువగల ఒక్కో కంబైన్డ్ హార్వెస్టర్ కు ప్రభుత్వం రూ.9,19,400 లను ప్రభుత్వం రాయితీ కల్పిస్తుండగా మిగిలిన మొత్తాన్ని రైతు భరించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ యాంత్రీకరణ అత్యావశ్యమని మంత్రి అన్నారు. రైతుకు అదును పదును ఉంటుందని సకాలంలో యంత్ర సామగ్రిని అందజేయడం వలన ప్రయో జనం ఉంటుందని చెప్పారు. కోతల సమ యంలో కంబైన్డ్ హార్వెస్టర్లు అందించడం ఉపయోగ కరమని చెప్పారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయుటకు రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని చెప్పారు. రాయితీపై అందించాల్సిన యంత్ర సామగ్రిని సకాలంలో అందించుటకు అవసరమగు అన్ని చర్యలు తీసుకుంటామని, బిల్లుల బకాయిలు త్వరిత గతిన పరిష్కారం కావడానికి చర్యలు చేపడ తామని మంత్రి పేర్కొన్నారు. కుబోటో షో రూం డీలర్ డా.ఎం.బాలచంద్రరావు నాయుడు మాట్లాడుతూ యాంత్రీకరణకు ప్రభుత్వం 60 నుండి 70 శాతం వరకు వివిధ పనిముట్లపై రాయితీ కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీ మొత్తం త్వరితగతిన విడు దల చేయడం వలన రైతులకు ప్రయోజన కరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచా లకులు బి.జి.వి.ప్రసాద్, ఉప సంచాలకులు కె.శ్రీధర్, వ్యవసాయ అధికారి వై.సురేష్, డిసిఎం ఎస్ మాజీ అధ్యక్షులు గొండు కృష్ణమూర్తి., గొండు రఘురాం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పెనుమూరు మండలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కలికిరి కొండ శ్రీ వెంకేశ్వర స్వామి దేవాలయం పరిధిలోకి తీసుకున్న సందర్భంగా కలికిరి కొండలో స్వామి వారి సన్నిధికి విచ్చేసిన టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి, ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మీా బాబు , జంగాలపల్లి శ్రీనివాసులు ,ఆదిమూలం , జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్ రెడ్డి, మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్ రెడ్డి మరియు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అధికారులు మండల నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహలను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



భీమునిపట్నం : ప్రభుత్వ వసతి గ ృహంలో మెరుగైన వసతులు కల్పిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాస రావు వెల్లడించారు. ఎస్.సి మరియు బి.సి వర్గాలు మా ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివి. అనగారిక వర్గాల అభివ ృద్ధి మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. శుక్రవారం సాయత్రం ఎస్.సి మరియు బి.సి వసతి గృహంలో ఆయన ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్ లో నీటి సమస్య, భోజన వసతి మరియు ఇతర మౌలిక సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి .వై.యస్.జగన్మోహనరెడ్డి ఆదేశాలు మేరకు ప్రభుత్వ వసతి గ ృహంపై ప్రత్యేక ద ృష్టి పెట్టారని తెలిపారు. హాస్టలో ఉన్న మౌలిక సదుపాయాలు కాని, మరమత్తులు కాని , అన్నిటిపై ప్రత్యేక ద ృష్టి పెట్టారని, కావలసిన నిధులు కేటాయిస్తామని చెప్పారు. హాస్టల్లో పిల్లలకు పౌష్టిక ఆహారం కల్పించాలని అధికారులకు ఆదేశాలు వ్యక్తం చేసారు. నాణ్యమైన విద్యను అందించటమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభివ ృద్ధి ప్రభుత్వ వసతి గ ృహాలలో అన్ని రకాల వసతులు కలిపిస్తు నిన్నే ప్రభుత్వం ప్రతీష్టత్మకంగా తీసుకున్నారు నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రతి పాటశాలలో అన్ని సదుపాయాలు కలిపిస్తు, దేశంలోనే విద్యా రంగంలో మొదటి స్థానంలోకి తీసుకురా వటానికి రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేస్తుందని చెప్పారు. ఈ యొక్క తనిఖి లో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి వసంతి కుమారి ఎస్.సి మరియు బి.సి హాస్టల్స్ వార్డెన్స్ క ృష్ణారావు బ్రహ్మానందం , ఎస్.సి. సెల్ నాయకులు బాగం గోపాల్ రావు, జి.వి. రమణ, అప్పలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్, జీరు బాస్కర్ రెడ్డి, టౌన్ సేక్రెటరీ అల్లిపిల్లి నరసింగ రావు, జీరు. వెంకట రెడ్డి, బి.సి. సెల్ నాయకులు వాసుపల్లి. కొండబాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్. ప్రభాకర్ నాయుడు, గుండాసు.మదునాయుడు ,చెల్లూరి గౌరినాయుడు,ప్రగడ చంటి తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నంలో ఎస్పి నాయుడు ఎర్పాటు చేసిన డాక్టర్స్ హెూమియో హాస్పటల్స్‌ను రాష్ట్ర శాసన సభ సభాపతి తమ్మినేని సీతారాంతో కలిసి ప్రారంభిస్తున్న కేంద్ర మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు డా కిల్లి క ృపారాణి , మరియు డా,,కిల్లి. రామ్మోహనరావు పలువురు వైద్యులు ,ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ 1,00,116/-



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా ముమ్మిడివరం మండలం అయినాపురం బావడ గ్రామానికి చెందిన కముజు.చంద్రరావు రూ.1,00,116/- విరాళమును దేవస్థానం ఏఈవో ప్రసాద్ కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో మార్చి 19వ తేదీన కముజు.చంద్రరావు,సుబధ్రమ్మ పేరు మీద అన్నదానం జరిపించ వలసినదిగా కోరారు.ఈ సందర్భంగా ఏఈవో ప్రసాద్ దాతలను అభినందించారు.

## సత్యదేవుడ్ని దర్శించిన ఎమ్మెల్యే పెట్ల.గణేష్

అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల.ఉమాశంకర్ గణేష్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేసిన అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు కొండపల్లి. అప్పారావు, కొల్లు.చిన్న,దడాల.సతీష్ తదితరులు కలిసి శ్రీ స్వామివారి జాపికను అందజేశారు.



42వ వార్డు గణేష్ నగర్ గౌరీపరమేశ్వరుల కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఏం ఎల్ ఏ గణబాబు

## ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వక్తృత్వ పోటీలు



కాకినాడ: ఆదిత్య పీజీ క్యాంపస్‌లో 52వ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన రెండవ రోజు వక్తృత్వ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ శ్రీ బి.ఇ.వి.యల్. నాయుడు, ఆదిత్య స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి డి.బ్యూల, ఆదిత్య మేనెజ్మెంట్ ప్రిన్సిపాల్ శ్రీమతి యస్.సుమ, ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల చీఫ్ లైబ్రేరియన్ యస్.వి.ఆర్. ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ వక్తృత్వ పోటీలకు అన్ని ఇంటర్ కళాశాలల నుండి 55 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. "ఆర్టికల్ 370" అనే అంశంపై వ్యక్తృత్వ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ శ్రీ బి.ఇ.వి.యల్. నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్స్ మరియు చీఫ్ లైబ్రేరియన్ పర్యవేక్షించి, అభినందించారు.

## సత్యదేవుడ్ని దర్శించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విజయలక్ష్మి



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి కొంగర.విజయలక్ష్మి కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్ ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేసిన అనంతరం ఈవో వి.త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరంలో ఘంటసాల సంగీత కళా పీఠం వారి రాష్ట్ర స్థాయి సినిమా పాటల పోటీలు

అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో ఘంటసాల సంగీత కళా పీఠం కాకినాడ వారి ఆధ్వర్యంలో డిశంబరు 1వ తేదీన రాష్ట్ర స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు మొదటి రౌండ్ ఎంపిక జరుగును.ఇందులో 15 సంవత్సరముల వయస్సు వరకు జూనియర్ విభాగం గానూ,35 సంవత్సరముల వయస్సు వరకు సీనియర్స్ విభాగం గానూ నిర్వహించెదరు. కావున ఈ పోటీలలో పాల్గొనే గాయనీ,గాయకులు తమ వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావలెను.అదేవిధంగా పాటల పోటీలలో పాల్గొనే అభ్యర్థులు జూనియర్స్ రూ.50/- సీనియర్స్ రూ.100/- ప్రవేశ రుసుము చెల్లించవలెను.ఈ పోటీలలో ఎంపికైన వారు డిసెంబర్ 8 వ తేదీన కాకినాడ లో జరిగే రెండవ రౌండ్ పోటీలకు అర్హత సాధిస్తారు.మూడవ ఫైనల్ రౌండ్ డిశంబరు 25 వ తేదీ కాకినాడ సూర్య కళామందిరము నందు నిర్వహించబడును.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి తో పాటు షీల్డ్,ప్రశంసా పత్రము ఇవ్వడం జరుగుతుంది.అదేవిధంగా ఈ పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రశంసా పత్రము ఇవ్వడం జరుగుతుంది.

ఇందులో భాగంగా డిశంబరు 1వ తేదీన అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగే మొదటి రౌండ్ పోటీలలో పాల్గొనే అభ్యర్థులు ఆ రోజు ఉదయం 8-00 గంటల నుండి 9-00 గంటల లోపు తమ పేరు,పూర్తి వివరములను అక్కడే రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను.పాటల పోటీలు ఉదయం 9-00 గంటల నుండి ప్రారంభించబడును.కావున పోటీలలో పాల్గొనే అభ్యర్థులు తమకు నచ్చిన పాటలను పాడవచ్చును.ఈ పాటల పోటీలలో పాల్గొనే అభ్యులకు ఏమైన సందేహములు ఉంటే 9951370805 అను నెంబరుకు ఫోన్ చేసి పూర్తి వివరములు అడిగి తెలుసుకోవచ్చును.

## అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు పంపిణీ

గొలుగొండ: అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జోగుంపేట, గొలుగొండ గ్రామాల్లో ఇళ్ల స్థలాల కోసం భూములను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోనూ ఇళ్ల స్థలాల మంజూరు చేసేందుకు గ్రామ వాలంటీర్లు గుర్తించిన లబ్ధిదారులకు స్థలాలు సేకరించా మన్నారు. ఆయా గ్రామాల్లో లేఅవుట్ సిద్ధం చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ చినబాబు, శ్రీను, నాయకులు, చిటికెల వరహాలబాబు పాల్గొన్నారు.

## మద్యం షాపు తొలగించాలంటూ మహిళల ఆందోళన

నర్సీపట్నం: ఇళ్ల మధ్య మద్యం షాపు తొలగించాలంటూ గత 12 రోజులుగా జనసేన, ఐద్వా నాయకుల ఆధ్వర్యంలో చెట్టుపల్లి గ్రామస్థులు చేస్తున్న ఆందోళనకు ఎక్సైజ్‌శాఖ అధికారులు దిగొచ్చారు.

శుక్రవారం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ శ్రీనివాసరావు వచ్చి ఇంటి ఆవాసాల మధ్య ఉన్న షాపును తొలగిస్తామని చెప్పారు. దీంతో గ్రామస్థులు జనసేన నాయకులు రాజాన వీర సూర్యచంద్ర, నర్సీపట్నం రూరల్ నాయకులు ఊడి చక్రవర్తి, ఐద్వా నాయకులు కె.సూర్యప్రభ, గౌరీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు చలపాక కృష్ణ, యర్రా ఈశ్వరరావు, భవానీ, పసుపులేటి వరలక్ష్మి, కోనా సోమేశ్వరి, రెడ్డి నాగమణి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# రైస్ టెక్ ఎక్స్పో ప్రారంభం




కాకినాడ : రైస్ టెక్ ఎక్స్పో 29వ అంతర్జాతీయ ప్రదర్శన శుక్రవారం కాకినాడలో ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ద్వారంపూడి భాస్కర రెడ్డి ఈ ప్రదర్శన ప్రారంభించారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లో రైతులు నాణ్యమైన వరి ఉత్పత్తులు పండిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారంగా విరాజిల్లుతూ అన్నపూర్ణగా పెరుగాంచిందన్నారు.ఇక్కడ పండే ధాన్యం దేశంలో అవసరాలకు మాత్రమే కాకుండా విదేశాలకు బియ్యం రూపంలో ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. రెండు జిల్లాల్లోనూ అనేక రైస్ మిల్లులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బియ్యం తయారు చేసి ఎగుమతులు జరపాలని సూచించారు. దేశంలో పేరెన్నికగన్న కంపెనీలు తమ ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో ఉన్నాయని అన్నారు.ఈప్రదర్శన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాకినాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామారెడ్డి, ప్రదర్శన కన్వీనర్ ఎస్.కె.బాజి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు,మిల్లర్లు పాల్గొన్నారు.

## ఆంగ్ల మాధ్యమం పెట్టండి - తెలుగు మాధ్యమం రద్దు చేయకండి - ఎస్ఎఫ్ఐ



అన్నవరం: తూ.గో.జిల్లా శంఖవరం మండల రెవిన్యూ కార్యాలయంలో మండల తహశీల్దారు గార్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం తీసుకొని రావడం మంచిదే కానీ జీవో నెం.81 ద్వారా పూర్తి స్థాయిలో తెలుగు మాధ్యమం రద్దు చేయడం మంచి పద్దతి కాదని తెలియ జేస్తూ వినతి పత్రము సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బి.శివరాజు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నిండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు విద్యను జీవో నెం.81 ద్వారా కేవలం ఆంగ్ల మాధ్యమం లోనే ఉంటుందని చెప్పారు. అయితే దీని మూలముగా విద్యార్థులు చాలా వరకు విద్యను మధ్యలోనే విడిచి పెట్టి వెళ్ళి పోతారని తెలిపారు.మాత ృ భాషలో విద్యను అభ్యసించడం ద్వారా శాస్త్రీయ ద ృక్పథం పెరుగుతుందని,ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం చదివితే విద్యార్థులకి ఆంగ్లంలో బ్రిడ్జి కోర్సు ఏర్పాటు చేయాలి కానీ పూర్తి స్థాయిలో తెలుగును రద్దు చేయకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు వన్నెపూడి. స్వామి,యన్నం శరాజు,ఎమ్.దుర్గా గోపి,శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



విశాఖ ఉత్తర నియోజకవర్గం 35వార్డు కంచరపాలెం,జోగారావు నగర్ గ్రామ అభివృద్ధి సేవా సంఘం వారు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ను కలిసి జోగారావు నగర్ గ్రామంలో ఉన్న ఇల్లు పట్టాలు,ఇంటి పన్ను,సి.సి.రోడ్డులు నిర్మాణం సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేసారు.

## యాంత్రీకరణ దిశగా రైతులు అడుగులు వేయాలి



శ్రీకాకుళం : రైతులు వ్యవసాయ యాంత్రీకరణ దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పిలుపునిచ్చారు. శుక్ర వారం సాయంత్రం బలగలోగల కుబోటో వ్యవసాయ యాంత్రీకరణ షోరూం వద్ద ధాన్యం కంబైన్డు హార్వెస్టర్లు మూడింటిని మంత్రి రైతులకు పంపిణీ చేసారు. రూ.24,73,500 విలువగల ఒక్కో కంబైన్డు హార్వెస్టర్ కు ప్రభుత్వం రూ.9,19,400 లను ప్రభుత్వం రాయితీ కల్పిస్తుండగా మిగిలిన మొత్తాన్ని రైతు భరించాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ యాంత్రీకరణ అత్యావశ్యమని మంత్రి అన్నారు. రైతుకు అదును పదును ఉంటుందని సకాలంలో యంత్రసామగ్రిని అందజేయడం వలన ప్రయోజనం ఉంటుందని చెప్పారు. కోతల సమయంలో కంబైన్డు హార్వెస్టర్లు అందించడం ఉపయోగకరమని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయుటకు రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని చెప్పారు. రాయితీపై అందించాల్సిన యంత్ర సామగ్రిని సకాలంలో అందించుటకు అవసరమగు అన్ని చర్యలు తీసుకుంటామని, బిల్లుల బకాయిలు త్వరితగతిన పరిష్కారం కావడానికి చర్యలు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. కుబోటో షో రూం డీలర్ డా.ఎం.బాలచంద్రరావు నాయుడు మాట్లాడుతూ యాంత్రీకరణకు ప్రభుత్వం 60 నుండి 70 శాతం వరకు వివిధ పనిముట్లపై రాయితీ కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీ మొత్తం త్వరితగతిన విడుదల చేయడం వలన రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు బి.జి.వి.ప్రసాద్, ఉపసంచాలకులు కె.శ్రీధర్, వ్యవసాయ అధికారి వై.సురేష్, డిసిఎంఎస్ మాజీ అధ్యక్షులు గొండు కృష్ణమూర్తి., గొండు రఘురాం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారత అంతరిక్ష విజయాల వెనుక వందశాతం స్వదేశీ పరిజ్ఞానం

## గీతం పదవ స్నాతకోత్సవంలో ఐఐఎసీ ఛాన్సలర్





హైదరాబాద్ : భారతదేశం సాధిస్తున్న అంతరిక్ష విజయాల వెనుక వంద శాతం స్వదేశీ పరిజ్ఞానం, మేథస్సు కీలకపాత్ర పోషిస్తున్నాయని, రానున్న కాలంలో సరికొత్త భారతదేశాన్ని భవిష్యతరాలు వీక్షించనున్నాయని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (తిరువనంతపురం) ఛాన్స్ లర్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ బీ.ఎన్.సురేష్ పేర్కొన్నారు. గీతం డీమ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ పదవ స్నాతకోత్సవానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా 70, 80వ దశకాలలో సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి అభివృద్ధి చెందిన దేశాలు వెనుకాడిన సందర్భాన్ని దేశంలోని యువశాస్త్రవేత్తలు సవాలుగా తీసుకున్నారని, నేడు ప్రపంచంలోని ఏ దేశానికీ తీసిపోని విధంగా చంద్రుడిపై కాలుమోపే స్థాయిలో స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశారని వివరించారు. అంతరిక్షంలో విజయం సాధించడం అంటే భూకక్ష్యను దాటి శూన్యంలో కంటికి కనిపించకుండా ప్రయాణించే ఉపగ్రహ గమనాన్ని నిర్దేశిస్తూ ప్రయోగించడం, అది లక్ష్యాన్ని చేరడం అని ఆయన పేర్కొన్నారు. ఇది సాంకేతిక నిపుణులు కలిసికట్టుగా ప్రణాళికతో సాధించే విజయం అని ఆయన తెలిపారు. నైపుణ్యం గల యువత అవకాశాల కోసం ఇతర దేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా భారతదేశంలోనూ ఇప్పుడు అవకాశాలు మెండుగా లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అంతరిక్ష పరిజ్ఞానంతో పాటు అణువిజ్ఞానం, వ్యవసాయ రంగం, నిర్మాణ రంగాలలో భారతదేశం ఎంతో ప్రగతి సాధించిందని ఆయన తెలిపారు. వైఫల్యాల నుంచి యువత పాఠాలను నేర్చుకోవాలని అప్పుడే విజయాలు సాధ్యపడతాయన్నారు.

నవభారతాన్ని ఆవిష్కరించే సరికొత్త లక్ష్యాలపై నేటితరం గురిపెట్టాలని సూచించారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరడానికి కృషిచేయాలని పట్టభద్రులవుతున్న విద్యార్థులకు డాక్టర్ సురేష్ పిలుపునిచ్చారు. ఐఐఎస్టీ కులపతి డాక్టర్ బి.ఎన్.సురేష్, అకాడమియా అప్తమోలాజికా ఇంటర్నేషనలిస్ చైర్మన్ డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వరరావులకు గౌరవ డాక్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీలను, లక్ష్మీ ఆసు యంత్రం సృష్టికర్త శ్రీ చింతికింది మల్లేశంకు డాక్టర్ ఆఫ్ లెటర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు.

విజయం సాధించాలనే కాంక్ష ఉంటే తప్పకుండా విజయం సాధిస్తామని గుళ్లపల్లి ఎన్.రావు ఉద్బోధించారు. యువత శక్తియుక్తులను సమాజ శ్రేయస్సుకు కోసం వెచ్చించాలని ఆయన పిలుపునిచ్చారు.

లక్ష్మీ ఆసు యంత్రం సృష్టికర్త శ్రీ చింతికింది మల్లేశం మాట్లాడుతూ, చేనేత మగ్గం నేయడంలో ఆసు పోయడం కీలకమైన పని. ఆసు పోస్తే కానీ చీర నేయడం కుదరదు. ఈ పనిలో మా అమ్మ బాగా అలసిపోయి, ఆ పనిలోకి తనను రావద్దని నివారించేది. ఒక చీరకు తొమ్మిది వేల సార్లు నాలుగు అడుగుల దూరం చేయిని కదపాలి. అలా చేసి చేసి బాగా అలసిపోయేది. మా నాన్నతో పాటు నేనూ మగ్గం నేయడంతో ఆమెకు పని భారం రెట్టింపు అయింది. దానిని నివారించడం కోసం ఏడేళ్ళు శ్రమపడి మా తల్లి కోసం రూపొందించిన యంత్రం వ్యవస్థను మార్చింది అని సభికుల హర్షధ్వానాల మధ్య వివరించారు.

'మీ యంత్రం మా జీవితాలను మార్చింది అన్నప్పుడు' గర్వపడతానని, దాని ద్వారా తనకు కూడా విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిందని చెప్పారు. 'చాలామంది ప్రయత్నాలు చేస్తారు, మధ్యలో ఆగిపోతారు. విజయవంతమైనవి తక్కువ ఉంటాయి. అలా ఆగిపోకుండా ముందుకు సాగితే విజయం సాధించవచ్చు అనే ఇతివృత్తంలో 'మల్లేశం' సినిమాను తెరకెక్కించారు. సామాన్య చేనేత కార్మికుడి జీవితం సినిమాగా రావడం గర్వంగా భావిస్తాను అని మల్లేశం అభిప్రాయపడ్డారు. ఈ ఏ పనినైనా అంచెలంచెలుగా చేస్తాను. చేసే పనిని బాగా ఇష్టపడతాను. ఇష్టపడ్డప్పుడు ఎంత కష్టమైనా చేయడానికి వెనుకాడం. ఇష్టంతో చేస్తే అవలీలగా లక్ష్యాన్ని చేరతాం. కష్టమనుకుంటే విఫలమవుతాం. పది రకాల లక్ష్యాలను ఒకేసారి ఛేదించలేము. ఒక్కొక్కదాన్నీ చిన్న చిన్నగా ఛేదించుకుంటూ ముందుకెళితే విజయం సాధిస్తాం అని విద్యార్థులకు ఆయన ఉద్బోధించారు.

జాతిపిత గాంధీ మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం పలు కోర్సులకు రూపకల్పన చేస్తోందని గీతం కులపతి ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు పేర్కొన్నారు. గాంధీ మార్గం భవిష్యత్తరాలకు ఆచరణయోగ్యమైనదని, సమాజంలో శాంతి స్థాపనకు అనువైనన్నారు.

గీతం ఉపకులపతి ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ విశ్వవిద్యాలయం వార్షిక నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకింగ్ దిశగా నడిపించడానికి విజన్-2025 డాక్యుమెంటును రూపొందించినట్టు ఆయన వెల్లడించారు. ,

ఈ ఏడాది గీతం నుంచి వివిధ విభాగాలలో పరిశోధనలు పూర్తిచేసిన 19 మంది రీసెర్చ్ స్కాలర్లకు పీహెచ్ డీ డిగ్రీలను అందుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచి మొదటి ర్యాంకులో నిలిచిన పది మంది విద్యార్థులకు డాక్టర్ ఎంవీవీఎస్ పేరిట నెలకొల్పిన (ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్) బంగారు పతకాలను అందజేశారు. గీతం డీమ్ విశ్వవిద్యాలయం నుంచి 2018-19 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, ఎంబీఏ, సైన్స్ కోర్సులు పూర్తిచేసిన దాదాపు 800 మంది పట్టభద్రులకు స్నాతకోత్తర డిగ్రీలను, బంగారు పతకాలను ఛాన్సర్ అందజేశారు. అత్యుత్తమ పరిశోధలకు అవార్డులను అందజేశారు.

ఈ స్నాతకోత్సవంలో గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.గంగాధరరావు, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్లు, డైరెక్టర్లు, పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

### శతాబ్దాల నాటి స్నాతకోత్సవ వస్త్రధారణకు వీడ్కోలు

గీతం డీమ్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో విద్యార్థులు తెల్లని కుర్తా, పైజమాలతో హాజరు కావడంతో శివాజీ ఆడిటోరియం ధవళ వర్ణ శోభతో కనువిందు చేసింది. అలాగే స్నాతకోత్సవంలో శతాబ్దాల నాటి వస్త్రధారణకు (నల్లని ఓవర్ కోటు) వీడ్కోలు పలికి, వాటి స్థానే విద్యార్థులకు

ఖాదీతో రూపొందించిన కండువా (స్టోల్)లను అందజేశారు. వీటితోపాటు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర గ్రంథం, గాంధీ సూక్తుల పుస్తకాలను స్నాతకోత్సవ పట్టాలతో పాటు విద్యార్థులకు అందజేశారు.

### అత్యుత్తమ పరిశోధకుల అవార్డు

డాక్టర్ కె.మంజునాథాచారి, ప్రొఫెసర్, విభాగాధిపతి, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్

ఇంజనీరింగ్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విభాగం డాక్టర్ నరేష్ కుమార్ కటారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, రసాయనశాస్త్ర విభాగం, స్కూల్ ఆఫ్ సైన్స్ డాక్టర్ ఎంవీవీఎస్ పేరిట నెలకొల్పిన (ప్రెసిడెంట్) బంగారు పతకాలు

నవార్ పూజిత, ఎంటెక్ అన్ని విభాగాలలో అత్యుత్తమ ర్యాంకర్ ఆర్.అనూష, బీటెక్ అన్ని విభాగాలలో అత్యుత్తమ ర్యాంకుతో పాటు ఈసీఈ విభాగం ప్రథమ ర్యాంకర్ ధనేకుల వెంకట సాం క్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లో ప్రథమ ర్యాంకర్ శీలం ప్రసాద్, బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ లో ప్రథమ ర్యాంకర్ సాయిప్రియ తొడుపునూరి, బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో ప్రథమ ర్యాంకర్ దెందులూరి మేఘన, బీటెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో ప్రథమ ర్యాంకర్

**మూల అనూష, ఎంబీఏలో ప్రథమ ర్యాంకర్**

పొరండ్ల పవన్, బీఎస్సీ (హానర్స్) కెమిస్ట్రీలో ప్రథమ ర్యాంకర్ పూర్వవిద్యార్థుల బంగారు పతకం చల్లా అర్పిత రెడ్డి, యూజీ, పీజీ ఇంజనీరింగ్ కోర్సులలో బెస్ట్-ఆల్ రౌండర్ బంగారు పతకం టాపర్స్ బంగారు పతకం (మెజర్స్ వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ లిమిటెడ్, మెదక్ సౌజన్యంతో) బోరంచ సొహైల్ రెడ్డి, మెకానికల్ ఇంజనీరింగ్ లో ప్రథమ ర్యాంకర్

# ఎంపీలకు సీఎం జగన్ దిశానిర్దేశం



తాడేపల్లి: పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కాగా సమావేశం అనంతరం లోక్‌సభా పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి మేలు చేసే ప్రతీ విషయంలో ఎంపీలు ముందుండాలని సీఎం జగన్ ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర సమస్యలు, ప్రత్యేక హోదా కోసం సభలో ప్రతీ అవకాశాన్ని వినియోగించు కుంటామని పేర్కొన్నారు. పోలవరం నిధుల సత్వరమే విడుదలయ్యేలా ప్రయత్నిస్తామన్నారు. అదే విధంగా ప్రాజెక్టు భూసేకరణ కోసం కూడా ఒత్తిడి తీసుకువస్తామని మిథున్‌రెడ్డి వెల్లడించారు. అలాగే రామాయపట్నం పోర్టు, వెనుకబడిన జిల్లాల నిధుల కోసం పోరాటం చేస్తామన్నారు. విభజన చట్టంలో రాష్ట్రానికి రావాల్సిన అన్ని అంశాలను ప్రస్తావిస్తామని వెల్లడించారు. ఇక రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎంపీ సత్యవతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం నిధుల కోసం పోరాడాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పేర్కొన్నారు.

# పవన్ లాంగ్ మార్చ్‌తో ప్రభుత్వానికి కనువిప్పు కలిగింది

- డొక్కా సీతమ్మ స్ఫూర్తితో భవన నిర్మాణ కార్మికులకు ఆహార శిబిరాలు
- ప్రజాసంక్షేమ పాలన మరువవద్దు .. కార్మికులకు అండగా నిలబడండి
- సురక్ష హెల్త్ పార్క్ అధినేత, జనసేన నాయకుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు



విశాఖ సిటీ : జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు భవన నిర్మాణ కార్మికుల కోసం ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు మీద ఉచిత ఆహార శిబిరాలు సురక్ష హెల్త్ పార్క్ అధినేత, జనసేన ఉత్తర నియోజవర్గ నాయకుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గంలోని కంచరపాలెం కప్పరాడ, పంజాబ్ హొటల్ జంక్షన్, మర్రిపాలెం మహారాణి వీది, తదితర ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు డాక్టర్ బొడ్డేపల్లి రఘు చేతుల మీదుగా ఆహార పంపిణీ కార్యక్రమం చేపట్టారు .

ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గ జనసేనాని డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు భవన నిర్మాణ కార్మికులకు శుక్ర, శనివారాల్లో ఆహార పంపిణీ కార్యక్రమం ఆయా నియోజవర్గాల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. గత మూడు నెలలుగా భవన నిర్మాణ కార్మికులు ఇసుక లేక ఉపాధి లేక ఎన్నో కష్టాలు పడుతున్నారని ఈ తరుణంలో పవన్ కల్యాణ్ లాంగ్ మార్చ్‌తో రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారని అన్నారు .

ప్రజాస్వామ్యంలో భవన నిర్మాణ కార్మికులకు ఏ తరహా సమస్యలున్నా జనసేన పార్టీ అండగా నిలుస్తుందన్నారు .కనుక ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలవాలన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికార దాహంతో రాష్ట్ర పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రాభివద్ధిని కాంక్షిస్తూ ప్రజలకు అండదండగా ఉండాలే కానీ, అభివద్ధిని పక్కనబెట్టి స్వప్రయోజనాల కోసం వెంపర్లాడవద్దని జనసేన పార్టీ తరపున హెచ్చరిస్తున్నామన్నారు. తమ నాయకుడు పవన్ కల్యాణ్ ప్రజాపక్షాన నిలబడి పోరాటాలు చేస్తుంటే వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని డాక్టర్ రఘు తెలియజేశారు. ఈమేరకు సుమారు 3,000 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులకు ఆహార పంపిణి చేశారు.

ఈ కార్యక్రములో సతీష్, భాషా, ఎల్లాజీ, ధన రాజ్, సురేష్ , చిన్న మోహన్ ,ఫని అష్రఫ్ , దీపక్ ,ఆదిత్య ,అప్పారావు గణేష్, కనకరాజు మరియు అధిక సంఖ్యలో నిర్వాహకులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రారంభమైన

# శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి హిందూ ధర్మ ప్రచారయాత్ర

- ఉమ్మడి మెదక్ జిల్లాలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి పర్యటన
- సిద్దిపేట శరబేశ్వర, కోటిలింగేశ్వర ఆలయాలను దర్శించుకున్నశ్రీ స్వాత్మానందేంద్ర
- హనుమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ రాజశ్యామల అమ్మవారికి పీఠపూజలు
- నవంబర్ 18 వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యటించనున్న స్వామీజీ



సిద్ధిపేట (తెలంగాణ) : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి తెలంగాణ హిందూ ధర్మ ప్రచారయాత్ర ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో యాత్ర ముగించుకుని శుక్రవారం సిద్ధిపేటలో అడుగుపెట్టిన శ్రీ స్వాత్మానందేంద్రకు విశాఖ శ్రీ శారదాపీఠం భక్తులు ఘనస్వాగతం పలికారు.

నవంబర్ 15, శుక్రవారం నాడు సిద్ధిపేటలోని శరబేశ్వర ఆలయం, కోటి లింగేశ్వర ఆలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలను శ్రీ స్వాత్మానందేంద్ర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఆయా ఆలయాల అర్చకులు, అధికారులు, భక్తులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అలాగే హనుమాన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ రాజశ్యామల అమ్మవారికి పీఠపూజలు నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచారయాత్రలో భాగంగా నవంబర్ 15 నుంచి 18 వరకు శ్రీ స్వాత్మానందేంద్ర ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యటిస్తారు. ఈ నాలుగు రోజుల పాటు జిల్లాలోని పలు దేవాలయాల దర్శనంతో పాటు భక్తుల ఇండ్లలో పాదపూజల కార్యక్రమాల్లో స్వామిజీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా విశాఖ శ్రీ శారదాపీఠం భక్తులు, సిద్ధిపేట పట్టణ ప్రముఖులు, స్వామివారి హిందూ ధర్మ ప్రచార యాత్ర తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త సీహెచ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



● VIJAYABHANU - Visakhapatnam ●
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com